సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

బుధవారం | 13 డిసెంబర్ 2023 | పేజీలు 8

# పంట పొలాలపై ఏనుగులు గుంపు హల్ చల్

## - అటవీ శాఖ అధికారులు విఫలమయ్యారంటూ పలువురు రైతులు విమర్శలు...



**వి.కోట, మేజర్‌న్యూస్:**

వి.కోట మండలంలో ఏనుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి.యాలకల్లు గ్రామ పంచాయతిలో పరిధి లోని అటవీ ప్రాంత సరిహద్దు గ్రామాలైన వెర్రినాగేపల్లి గ్రామంలో పంట పొలాలపై 14 ఏనుగుల గుంపు పదే పదే చొరబడుతూ పంటలకు తీవ్రంగా నష్టం కలిగిస్తు న్నాయి.సోమవారం రాత్రి గుంపుగా ఏనుగులు వచ్చిచి వెర్రినాగేపల్లి గ్రామానికి చెందిన రైతు సుబ్రహ్మణ్యం పంటలపై విరుచుకుపడి ధ్వంసం చేశాయి. బీన్స్,అర టి పంటను తొక్కి నాశనం చేశాయి. మంగళవారం ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులు పంటలు ధ్వంస మై ఉండడాన్ని గుర్తించారు. సుమారు రూ. 8లక్ష మేరకు పంట నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు. దాదాపు 14ఏనుగుల గుంపు రైతులకు కంటిమీద కును కు లేకుండా చేస్తోంది. ఇంత జరుగుతున్నా ...2లో...

6లో

## బాధలు తీరాలంటే "టీడీపీ"కి పట్టం కట్టాలి..

### - మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

# పేదలందరికి న్యాయం చేస్తాం

## - అక్రమ పట్టాలపై మళ్లీ విచారణ జరిపిస్తాం



**పలమనేరు, మేజర్‌న్యూస్:**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే ప్రభు త్వ పథకాలకు అర్హులైన పేదలందరికీ తప్పక న్యాయం చేస్తామని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని టెర్రకోట కాలనీ, గంటావూరు (పార్ట్ ) అగరబత్తి కాలనీ మరియు గొబ్బిళ్ళ కోటూరు గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటి – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగం గా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గంటాఊరు కాలనీలో పలువురు లబ్ధిదారులు తాము అర్హులైనప్పటికీ పించన్లు, ఇంటి స్థలాలు లేవని అధికా రులకు ఎన్ని అర్జీలు పెట్టినా న్యాయం జరగలేదని వాపోయారు. స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు ప్రతి పనికి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తు ఇష్టనుసరం ఇళ్ల స్థలాలు అమ్ముకుంటు న్నారని ఆయనకు తెలియజేసారు. మరి కొంత మంది తమకు పట్టాలు అందిం చి స్థలాలు చూపకుండా నిర్లక్ష్యం చేస్తు న్నారని అధికారులు, నాయకుల చుట్టూ తిరగలేక విసిపోయామన్నారు. ఇక ఓ లబ్ధిదారుడు తనకు వస్తున్న పింఛన్ ను తొలగించారని ఈ విషయమై నాయకులను, అధికారులను ప్రశ్నించిన పాపానికి అధిక మొత్తంలో హౌస్ టాక్స్ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి లబ్ధిదారులకు భవిష్యత్తులో న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో తెలుగు దేశం పార్టీ అధికారంలోకొచ్చిన వెంటనే ...2లో...

### మంగళం ప్రజలకు శుభవార్త

# ఎమ్మెల్యే చెవిరెడ్డి చొరవ తో 22ఎ నిషేధిత జాబితా నుంచి ఇళ్ల స్థలాలకు విముక్తి



**35 ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ అర్హత**

**1564 మంది ప్రజలకు లబ్ధి**

**మీడియా సమావేశంలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**మంగళం మేజర్ న్యూస్..**

ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో మంగళం ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ అవకాశం లభించింది.. 35 ఏళ్ల నాటి సమస్యకు తెరపడి నట్లైందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఏళ్ల కల నెరవేర్చినందుకు లబ్ధిదారు లు, పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. తుడా ఛైర్మెన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ స్వీట్లు తినిపించారు. అందరికీ పంచి పెడుతూ సంబరాలు చేసుకున్నారు.మంగళం ఎమ్మెల్యే కార్యాలయం లో.. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళ వారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాల యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లా డుతూ.. సర్వే నెంబర్లను 1/1, 11/1 లలో ఇప్పటి వరకు 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల స్థలాలకు విముక్తి లభించిన్నారు. మంగళం క్వార్టర్స్, సప్తగిరి కాలనీ, అంబేద్కర్ కాలనీలలో 1,564 మందికి లబ్ధి చేకూరనుందను స్పష్టం చేశారు. వారం రోజుల్లో ఇళ్ల స్థలాలకు సంబం ధించిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పిస్తూ అర్హత పత్రాలు అందజేస్తామని వెల్లడిం చారు. మూడు దశభాలుగా ఇళ్ల ...2లో...

### ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి క్రీడా మైదానాలు పై

# ప్రత్యేక దృష్టి సారించండి

## - అసైన్మెంట్ భూములకు సంబంధించి విఆర్ఓ లాగిన్ను మరో మారు పరిశీలన చేయండి

## - జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఓటర్ల క్లైమ్‌లకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన15వ తేదీ నాటికి పూర్తి చేయాలి

### - ఇన్చార్జి కలెక్టర్ శ్రీనివాసులు



మారు పరిశీలన చేయలని ఆదేశం చేస్తున్న ఇన్చార్జి కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమా నికి సంబంధించి సంబంధిత అధికారు లు క్షేత్రస్థాయిలో పరిశీలించి క్రీడా పరికరాలు క్రీడా మైదానాల సంసిద్ధతను తెలియజేయాలని, అసైన్మెంట్ భూముల కు సంబంధించి విఆర్ఓ లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను మరొక్కసారి పరిశీ లించాలని ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి 15వ తేదీ నాటికి క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని ఇన్చార్జి కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. ఇన్చార్జి కలెక్టర్ మంగళవారం ఆర్డీఓలు,తాసిల్దార్లు, ఎన్నికల అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ...7లో...

# పేదలందరికీ న్యాయం...

(మొదటిపేజీ తరువాయి)

గంటాఊరు కాలనీలో ఇంటి పట్టాల విషయమై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామని అనర్హులైన వారు మోసపూరితమైన వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎ ఎం సి చైర్మన్ రామచంద్ర నాయుడు, నాయకులు ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్,చాంద్ భాష, ఖాజా,గ్యాస్ నాగరాజు, మదన్,శ్రీధర్, మురళి, అబ్దుల్లా, బాబాజాన్, సుబ్బనాగయ్య, చెంగప్ప,వీరప్ప, మహిళా విభాగం నాయకురాళ్లు శివకుమారి,ప్రమీలలతో పాటు జనసేన నాయకులు పసుపులేటి దిలీప్, అరుణ్ కుమార్, నాగరాజు, శివ, రమేష్, శీనా మరియు గంగవరం, పలమనేరు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట పొలాలపై...



(మొదటిపేజీ తరువాయి)

ఫారెస్ట్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని అక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏనుగులు గుంపు లక్షల విలువైన పంటలు ధ్వంసం చేస్తున్నా ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారంటూ వాపోతున్నారు.తమ పంటపొలాలపై గజ దాడులను రక్షించే వారే లేరా అని రైతులు కంట తడి పెడుతున్నారు. ఏనుగుల బారి నుండి తమ పంటలను కాపాడాలని రైతులు.. అధికారులను వేడుకుంటున్నారు. ఈ క్రమంలో ఏనుగుల గుంపును నియంత్రించడంలో, పంట, పొలాలను కాపాడడంలో అటవీ అధికారులు విఫలమయ్యారంటూ పలువురు విమర్శలు సంధిస్తున్నారు.

## మంగళం ప్రజలకు శుభవార్త....

(మొదటిపేజీ తరువాయి)

స్థలాల క్రమబద్ధీకరణలో తీవ్ర జాప్యం నెలకొందన్నారు. 1984 నుంచి ఎన్నో ప్రభుత్వాలు మారినా.. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచుకుందన్నారు. జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందనేందుకు ఈ సంఘటన నిదర్శన మన్నారు. తన తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ.. ప్రజాక్షేత్రం లో ప్రజా సేవకు అంకితమవుతానని స్పష్టం చేశారు. నన్ను ఆశీర్వదించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగ వాతావరణంలో రిజిస్ట్రేషన్ అర్హత పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించుకుందామని వెల్లడించారు. చిందే పల్లి లో కేటాయించిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారం అయింది.. ఈ నెలలోపు ప్లాట్లు కేటాయించే అవకాశం ఉందని మోహిత్ తెలిపారు. ఇందుకు గాను తుడా నిధులు రూ.15 లక్షలు ముందస్తుగా కేటాయించినట్లు వివరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నారాయణరెడ్డి, శివ శంకర్ రాజు, లక్ష్మీనారాయణ,, అశోక్ రెడ్డి, రాంబాబు, హరికృష్ణ, మల్లెమొగ్గలు ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ దరఖస్తులు...

(మొదటిపేజీ తరువాయి)

తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అదనపు అధికారి, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఆర్వో సేతుమాధవ్, డిప్యూటీ తాహాసీల్దార్ జీవన్, సూపర్ వైజర్లు, అదనపు సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీక రించిన భట్టి విక్రమార్క తొలిసారి గా మంగళవారం శ్రీవారి దర్శనార్థం తిరుమ లకు విచ్చేశారు. ఈ సంద ర్భంగా మంత్రికి ఏపీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు స్వాగతం పలికారు. టీటీడీ ఆధ్వర్యంలోని రచన అతిథి భవనంలో ఆయనకు శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. అనంతరం గౌడపేర చిట్టిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కృషి చేసే శక్తి సామర్థ్యాలను శ్రీవారు భట్టి విక్రమార్కకి అనుగ్రహించాలని ఆకాంక్షించారు.

### సంక్షేమం అభివృద్ధిపై విస్తృత ప్రచారం కల్పించడంలో

# వైసీపీ సోషల్ మీడియా ప్రధాన భూమిక పోషించాలి

### వైసీపీ సోషల్ మీడియా ఆత్మీయ సమ్మేళనంలో

### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు,మేజర్ న్యూస్.**




రాష్ట్రంలో గత నాలుగున్నర ఏళ్లుగా అమలు జరుగుతున్న సంక్షేమం,అభివృద్ధిపై విస్తృతంగా ప్రచారం కల్పించడంలో వైయస్సార్ సోషల్ మీడియా ప్రధాని భూమిక పోషించాల్సి ఉన్నట్టు తిరుపతి జిల్లా, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు.మంగళవారం స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో వైసీపీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు బాలిశెట్టి కిషోర్ అధ్యక్షతన,నియోజకవర్గ కన్వీనర్ శ్యాం ప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,వైయస్సార్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,భాస్కర్ నాయుడు,అపరంజి రాజు,పాలపద్మనాభం, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో సోషల్ మీడియా కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు.చేసింది మాత్రమే చెపితే చాలని,చేయనిది చెప్పుకోవలసిన అవసరం వైసీపీకి లేదన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో ఆసరా,చేయూత, విద్యాదీవెన,వసతి దీవెన,రైతు భరోసా,సామాజిక భద్రత పింఛను తదితర పథకాలపై క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికచేయుతపై వివరంగా సామాజిక మాధ్యమంలో వివరించాల్సిన అవసరం ఉందన్నారు.ఆ దిశగా సోషల్ మీడియా కార్యకర్తలు పనిచేయాలని ఆయన కోరారు. అదే సమయంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రతినిత్యం అబద్ధపు ప్రచారాన్ని సామాజిక మాధ్యమం ద్వారా పెడుతున్న పోస్టులకు తగ్గట్టు వైయస్సార్ సోషల్ మీడియా వేదికగా వాస్తవాలు ప్రతిబింబించేలా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత సోషల్ మీడియా కార్యకర్తలపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.రానున్న రెండు మూడు నెలలు ఎన్నికల సమయం కాబట్టి ఇది అత్యంత కీలకమన్నారు.పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి అందుతున్న ప్రతి సమాచారాన్ని ప్రజల మధ్యలోకి తీసుకెళ్లడానికి సోషల్ మీడియా వేదికను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ లేవన్నారు.సామాజిక భద్రత పింఛను సొమ్ము ఇక్కడ ఎంత మొత్తం పంపిణీ చేస్తున్నామన్నది ఇతర రాష్ట్రాలతో పోల్చి సోషల్ మీడియా వేదికగా కథనాలు విలువడాల్సిన అవసరం ఉందన్నారు.ఈసారి కూడా ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి రావడం ఖాయమని ఆయన తేల్చి చెప్పారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశ్రీ పరిమితిని త్వరలోనే 25 లక్షల రూపాయల వరకు పెంచబోతున్నట్టు ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జ్ వేలూరి రాకేష్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో స్పీడ్ పెంచాలన్నారు.పార్టీ పరంగా వస్తున్న సమాచారం తోపాటు స్థానికంగా ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను కూడా ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టడంతోపాటు ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్,ట్విట్టర్ వంటి వాటిలో కూడా అప్లోడ్ చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.వైయస్ఆర్ పార్టీ నేతలపై ప్రతిపక్ష నేతలు వ్యక్తిగత విమర్శలు చేసినప్పుడు అంతే స్థాయిలో దీటుగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు.రానున్నది ఎన్నికల సమయం కాబట్టి సోషల్ మీడియా కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.పార్టీని మళ్ళీ అధికారంలో తీసుకురావడానికి సోషల్ మీడియా వేదికగా ప్రచార అస్త్రాలను సంధించాలన్నారు.ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యురాలు మస్తానమ్మ,ఎంపీటీసీ శరవణ,సర్పంచులు రవి రెడ్డి,శేఖర్,వైఎస్ఆర్సిపి నాయకులు రాబర్ట్, శ్రీనివాసులు రెడ్డి,ఢిల్లీబాబుయాదవ్,పునీత్ కుమార్,శ్రీధర్ రెడ్డి,శోభన్,చెంచు, పలువురు సోషల్ మీడియా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో పార్టీ అభివృద్ధికి

## అహర్నిశలు కృషి చేస్తా

**- ఆమ్ ఆద్మీ పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు లోకేష్ రెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**



జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని చిత్తూరు జిల్లా అధ్యక్షుడు లోకేష్ రెడ్డి తెలిపారు. మంగళ వారం నగరం లోని స్థానిక చిత్తూరు ప్రెస్ నందు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా చిత్తూరు పార్లమెంట్ జిల్లా సమన్వయకర్తగా లోకేష్ రెడ్డిని నియమించినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శీరా రమేష్ తెలిపారు. సమావేశంలో అయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. వైసీపీలో ఉంటూ వైసీపీ అవినీతిని భరించలేక ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిన చంద్రగిరి చెందిన లోకేష్ రెడ్డిని జిల్లా సమన్వయకర్తగా నియమించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేసారు. అనంతరం లోకేష్ రెడ్డికి నియామక పత్రం అందజేశారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటాచలపతి, నాయకులు నగేష్, శేఖర్, విక్రమ్ రెడ్డి, బాల నరసింహులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ గణపతి బట్టుకి సన్మానం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



ప్రొఫెసర్ ఆచార్య గణపతి బట్టును రాష్ట్రీ య సాంస్కృత వి శ్వ వి ద్యా ల య ం అధికారులు మం గళవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈనెల 4 నుంచి 10తేదీ వరకు అయోధ్య రామాలయంకు పూర్వరంగంగా సంప్రోక్షణ అయోధ్యలో జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రొఫెసర్ ఆచార్య గణపతి కాంచీపురం పీఠాధిపతి తరపున అయోధ్య ప్రాంతానికి వెళ్లి ఏడు రోజులపాటు విశేష అనుష్టానాన్ని సరయూ నదీ తీరమున చేయించారు. ఈ సందర్భంగా అయోధ్య రామాలయ నిర్వాహకులు, యజమానులు, హోమం చేసే ఎనిమిది మంది రిత్వికులు, అయోధ్య రామాలయ కమిటీ సభ్యులు అందరూ విచ్చేశారు. లోక క్షేమాన్ని కొరకు, అయోధ్యా రామాలయ నిర్విఘ్న పరిసమాప్తి కొరకు ప్రారంభించిన విషయం అని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఉపకులపతులు డాక్టర్ జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి గణపతి భట్ ను అభినందించారు. వీరితో కూడా రిజిస్టార్ ఇన్చార్జ్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ డీన్ అకాడమిక్ అఫైర్స్ టీవీ రాఘవాచార్యులు విత్తాధికారి చక్రవర్తి రాఘవన్, డీన్ ఆఫ్ సాహిత్య అండ్ సంస్కృతి ప్రొఫెసర్ లలితా రాణి, దర్శన ఫ్యాకల్టీ డీల్ ఆచార్య విష్ణుభట్టాచార్యులు, ఆచార్య సత్యనారాయణ చారిలు గణపతి బట్టుని లోక క్షేమము కొరకు అయోధ్య రామాలయ నిర్మాణం కొరకు వారి ఆధ్వర్యంలో సంప్రోక్షణ పూర్వ రంగంగా వైదిక కార్యక్రమాన్ని నిర్వర్తించడం, వారిని రామాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం విశ్వవిద్యాలయానికి ఒక గౌరవపూర్వకంగా ఉందని వారిని ప్రశంసించారు.

# అంగన్వాడి వర్కర్స్ డిమాండ్లను పరిష్కరించాలంటూ నిరవధిక దీక్ష



పుత్తూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక దీక్షను చేపడుతున్న అంగన్వాడి వర్కర్లు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లను వారి సమస్యలను పరిష్కరించాలని నిరవధిక దీక్షను చేపట్టారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక దీక్షను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కరించడంతోపాటు తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. లేనిపక్షంలో ఈ నిరవధిక దీక్షను కొనసాగిస్తామని అంగన్వాడి వర్కర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులతోపాటు అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులచే వాహనాలు తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి పోలీసులు మంగళవారం మండలంలోని కోగిలేరు చెక్పోస్ట్ వద్ద సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. సాయంత్రం మూడు గంటల నుండి 5 వరకు జరిగిన ఈ తనిఖీలలో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వాహనదారులకు రహదారి భద్రత నియమాలను వివరించారు. సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, సరైన లైసెన్సు కలిగి వాహనాలను నడపాలని వాహన దారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో పెద్దపంజాణి పోలీస్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు, హెడ్ కానిస్టేబుల్ విశ్వనాథ, కానిస్టేబుళ్లు మల్లికార్జున, శ్రీనివాసులు, జయచంద్ర, వేణు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణకు లయన్స్ క్లబ్ శ్రీకారం

**కుప్పం, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణకు కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజు ఈ వ్యర్థాల సేకరణ కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆధునిక యుగంలో ఈ వ్యర్థాలు యావత్ ప్రపంచాన్ని కలుషితం చేస్తోందని ఈ వ్యక్తాల నుండి ప్రపంచాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ మహేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజు, కళాశాల వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం.. సాగు విధానం రైతన్నలకు మేలు

**కుప్పం, మేజర్ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ ) కర్నాటి ప్రభాకర్ రెడ్డి, కుప్పం నియోజకవర్గం లో కుప్పం మున్సిపాలిటీ సిగలపల్లి, గుడిపల్లి మండలం శెట్టిపల్లి, గొకర్లపల్లిలో ప్రకృతి వ్యవసాయము పద్దతి లో పండిస్తున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయములో ఏటిఎం మోడల్ ( తక్కువ పెట్టుబడితో ఒకేసారి పలు పంటలు పండిస్తు 365 రోజులు నిరంతరం రైతులు అధాయం సంపాదించే విధానం అని, ఏ టి ఎం .మోడల్‌తో ...నిరంతర ఆదాయం సాధ్యం అని, రైతులు కూడా చెబుతున్నారన్నారు అని అన్నారు. దేశంలో అసుపత్రులు తగ్గాలంటే .. ప్రకృతి వ్యవసాయానికి చెందిన స్వచ్ఛ ఉత్పత్తుల వినియోగం ప్రకృతి వ్యవసాయం ద్వారా



ఆరోగ్యకరమైన పంటలు మరియు అధిక దిగుబడులు సాధించ వచ్చు అని (కర్నాటి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు) కుప్పం ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగంగా వివరించారు. వ్యవసాయంలో రసాయన పదార్థాల వాడకం తగ్గించి – సేంద్రియ , సాంప్రదాయ ఎరువులను, 30 రకాల నవధాన్యాలను పీ.ఎం.డీ.ఎస్ విధానం ద్వారా పెంచి ఖర్చు తక్కువతో కూడిన ఒక్క అవుతో 15 ఎకరాల వ్యవసాయం చేయవచ్చు అని అన్నారు. మన గోవులు, పశువుల పేడ, మూత్రం నుండి మన ఇళ్లలోనే ఘన జీవమృతం, ద్రవ జీవామృతం, విత్తనశుద్ధితో, మన పొలాల్లో లభించే ఆకులు, అలములతో చేసిన కషాయాలతో భూమాత సారాన్ని పెంచి, ప్రకృతి సహజమైన విధానంలో వ్యవసాయం చేసి పలు పంటల విధానం, బార్డర్ పంటలు, రక్షితపంటల విధానం ద్వారా అద్భుతమైన ప్రకృతి వ్యవసాయ దిగుబడులు, రైతుకి మంచి అధాయలు సాధించవచ్చు అని... కర్నాటి ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సాగు విధానం రైతన్నలకు మేలు అని అన్నారు.

## జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుంది : ఎమ్మెల్సీ భరత్

**కుప్పం, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని.... ప్రజలు వైసీపీకి అండగా ఉండి ఆశీర్వదించాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్.. పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని సామగుట్ట పల్లిలో ఎమ్మెల్సీ భరత్ పర్యటించారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ మేరకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరింది అన్నది ప్రజలకు వివరించారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్య తీస్తున్నారని ప్రజలు జగనన్నకు అండగా ఉండి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏసు ప్రభువు ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి - పాస్టర్ డేవిడ్

**రేణిగుంట, మేజర్ న్యూస్:** ముందస్తు క్రిస్మస్ సంబరాల్లో భాగంగా చెక్ పోస్ట్ లోని జెరూసలేం అపోస్తలికి ప్రార్థన మందిరం నుండి జీసస్ గీతాలు ఆలపిస్తూ క్రిస్మస్ తాత వేషధారణలో పిల్లలు పెద్దలు రేణిగుంట పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రెవరెండ్ డేవిడ్ చంద్రన్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. క్రైస్తవులందరూ భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని కోరారు. ముందస్తు క్రిస్మస్ సందర్భంగా జెరూసలేం అపోస్థలిక్ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జరుపుకోవాలని ఆనవాయితిగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మందిరం విశ్వాసులు, క్రైస్తవులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలయే జగన్ ముఖ్య లక్ష్యం

**- సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్య ధ్యేయం ఎంపీపీ ప్రసాద్ రెడ్డి**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో తిమ్మాపల్లి గ్రామ పంచాయితీలో ప్రతి గడపగడపకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ మళ్లీ జగన్ రావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మళ్లీ జగన్ సీఎం ఎందుకు కావాలి అంటే ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలకే కృషి చేస్తున్న ముఖ్య నాయకుడు అందుకే మళ్ళీ జగన్ సీఎం కావాలన్నదే ప్రజల ఆకాంక్ష తెలిపారు. ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి పొందిన లబ్ధిదారులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ సాయి, మాజీ ఎంపిటిసి బాబు రాకేష్, కృష్ణ,సిద్ధ, శేఖర్, గృహ సారధులు, సచివాలయాల సిబ్బంది, వాలంటరీలు, వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన మదర్ థెరిసా విద్యార్థులు

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూరులో ఇటీవల జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే పోటీల్లో మండలంలోని లింగాపురం వద్ద గల మదర్ థెరిసా సిబిఎస్ఈ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు ఆ విద్యా సంస్థల చైర్మన్ రవీంద్రబాబు చెప్పారు. కటా, కుమితే విభాగాల్లో 14మొదటి బహుమతులు,12 ద్వితీయ బహుమతులు, 24తృతీయ బహుమతులతో పాటు ఓవరాల్ చాంపియన్షిప్ సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యదశ నుండే మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఎదగాలని సందేశమిచ్చి ఉత్తమ ప్రతిభలు కనబరిచిన విద్యార్థులను అభినందించారు. మదర్ తెరిసా సిబిఎస్ఈ పాఠశాల ప్రిన్సిపాల్ డేవిడ్, కరాటే సదాశివ విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు.

## నేడు గేట్‌లో ప్రాంగణ ఎంపికలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక భవాని నగర్ కూడలి లోని గేటు డిగ్రీ, పీజీ కళాశాలలో ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్ మహేంద్రలో బిపిఓ, ఫ్లిప్ కార్డ్, ఐ డి ఎఫ్ సి లో డిప్యూటీ మేనేజర్, అసోసియేట్ మేనేజర్, ముత్తూట్ ఫైనాన్స్ లో బ్రాంచ్ మేనేజర్, కస్టమర్ సర్వీసెస్, ఐసిఐసిఐలో రిలేషన్ షిప్ మేనేజర్ ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు. డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, చదివిన అభ్యర్థులు ఉదయం 9:30 గంటలకు ఎంపికల ప్రాంగణానికి హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9000072357, 8099088704, 900041345, 8247520 207 నంబర్లను సంప్రదించాలన్నారు.

## అవకాశం ఇవ్వండి... అండగా ఉంటాం - దుర్గమ్మ

**కుప్పం, మేజర్‌న్యూస్ :** 2024 ఎన్నికల్లో కుప్పం ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే అన్ని విధాలుగా అండగా ఉంటామని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ పేర్కొన్నారు. జగనన్నతో జనం భరత్ అన్నతో మనం కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డీకే పల్లిలో మంగళవారం ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి పసుపు కుంకుమతో సారె అందజేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా కుప్పం ప్రజలకు భరత్ కుటుంబం అండగా ఉంటుందని ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



## రష్ ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు పంపిణీ



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:**
కార్పొరేట్ వైద్యాన్నిసామా న్యప్రజలకుఅందిస్తూ వారి ఆరోగ్యపరిరక్షణకు పెద్ద పేట వేస్తూ రాయలసీమ జిల్లాలోనిప్రత్యేక గుర్తింపు పొందినది రష్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అని ఆసుపత్రిఅధినేత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పేర్కొన్నారు. తిరుపతిలోని రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో గల రష్ సూపర్ స్పెషాలిటీ. హాస్పిటల్లో రోగులకు మంగళవారం ఉచితంగా దుప్పట్లనుపంపిణీచేశారు. వాతావరణంలోవస్తున్నమార్పులను గుర్తించి చలి తీవ్రత నుండిరోగులు ఉప శమనంపొందేందుకు వీలుగా500కి పైగావున్నా వారికీ దుప్పట్లను పంపిణీ చేశారు.అలాగే ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ మౌనరెడ్డి, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆసుపత్రిలోని రోగులకుపండ్లుపంపిణీ చేసి, అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు, రష్ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను గురించిఆమెప్రశంసించారుఈకార్యక్రమంలో రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, డాక్టర్ కీర్తి సాగర్ రెడ్డి డాక్టరు మౌన రెడ్డి, డాక్టర్ బాబురావు, రోజా రేష్మ నూరి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## క్షత్రియ భవన నిర్మాణానికి కృషి

**: క్షత్రియ సేవా సంఘం ప్రతినిధులు**



సమావేశంలో మాట్లాడుతున్న క్షత్రియ సంఘం ప్రతినిధులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం ఇతర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే క్షత్రియ కుల బాంధవ్యాలకు సౌకర్యార్థం శ్రీవారి పాదాల చెంత తిరుపతి నగర పరిధిలో క్షత్రియ భవన నిర్మాణానికి కృషి చేయనున్నట్లు రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు శివరామరాజు, అధ్యక్షులు బలరామరాజు, క్షత్రియ సోదరులు సత్యనారాయణ రాజు, సుదర్శన రాజు, కేఎల్ వర్మ తెలిపారు. తిరుపతిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో క్షత్రియ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో తిరుపతి నగరంలో అన్ని వసతులతో కూడిన క్షత్రియ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే మూడు నెలల్లో శాస్త్రోత్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్రంలోని క్షత్రియ సంఘం నాయకులను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిల్డింగ్ నిర్మాణాన్ని పవర్ ప్రెసెంటేషన్ ద్వారా ప్రభాకర్ రాజు వివరించారు. తిరుపతిలో క్షత్రియ భవన నిర్మాణానికి బిల్డింగ్ కమిటీ ఏర్పాటు చేసామని తెలిపారు. కార్యదర్శి నారాయణ బాబు రాజు, డాక్టర్లు రవిరాజు, శ్రీధర్ రాజు, బాలరాజు, వీరేంద్ర వర్మ, మోహన్ రాజు, శ్రీధర్ వర్మ తదితరులు ప్రసంగిస్తూ ఐక్యమత్యంతో భవన నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ టెక్ రీసెర్చ్ ఫౌండేషన్ రీజనల్ కోఆర్డినేటర్ సుకుమార్ రాజు మాట్లాడుతూ ఎస్.టి.ఆర్.ఎఫ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, డాక్టర్ బాలరాజులను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

# సర్కారు దిగొచ్చేదాకా సమ్మె- అంగన్వాడీలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ జగన్ సర్కారు దిగొచ్చి అంగన్వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె నిరవధికంగా కొనసాగుతుందని అంగన్వాడీలు స్పష్టం చేశారు. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలమైన నేపథ్యంలో అంగన్వాడి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం స్థానిక శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టీయూ అనుబంధ సంఘాలు అంగన్వాడీ నాయకులు నిరవధిక సమ్మెకు దిగారు. వారికి సంఘీభావం తెలియజేసిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ ఎన్నికలు ముందు జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను విస్మరించారని చెప్పారు. తెలంగాణా



కన్నా వేతనం ఎక్కువగా ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్న సుప్రీమ్ నిబంధనలను తుంగలో తొక్కి జగన్ సర్కార్ అంగన్వాడీల శ్రమను దోచుకుంటోందని విమర్శించారు. అంగన్వాడీలు రిటైర్మెంట్ అనంతరం రూ.5 లక్షలు గ్రాట్యుటీ ఇవ్వాలనీ, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్న కనీస డిమాండ్లను జగన్ సర్కారు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అర్హులైన హెల్పర్లకు వర్కర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలనీ, రాజకీయ వేధింపులు మానాలనీ, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న అంగన్వాడీలా ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోకుంటే సమ్మె ఆగేదే లేదని స్పష్టం చేశారు. సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య, రేవతి, పుష్ప, సౌజన్య, ఐఎఫ్టియు నాయకులు భారతి పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో గంగ జాతర చాటింపు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో కార్తీక్ నెల నాల్గవ మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహించారు. రాత్రికి గంగ జాతర పురస్కరించుకొని చాటింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు. ఆలయం వద్ద చందనంతో అభిషేకం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు, వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాసులు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి

## కళా ఉత్సవ్ జిల్లా స్థాయి విజేతలు వీరే

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్ ) లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లోలి ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విజేతలను జిల్లా విద్యా శిక్షణ సంస్థ( డైట్ )ప్రిన్సిపాల్ డా.వి. శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్. గోపిక (జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పుత్తూరు),నాట్యం జానపదం,బాలికలు, కే ఉపేష్ (జడ్పీహెచ్ఎస్ పచ్చికాపల్లం) నృత్యం జానపదం బాలురు ఎస్.మేఘన (జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పుత్తూరు) ద్విమితీయ చిత్రణ బాలికలు, పి.జ్యోతీష్ (ఏపీ మోడల్ స్కూల్ కమ్మనపల్లి) ద్విమితీయచిత్రణ బాలురు. ఎన్. జస్వంత్ (జడ్.పి.హెచ్.ఎస్ పిల్లారిపట్టు) త్రిమితీయ చిత్రణ బాలురు. జి. పావని (ఏపీ మోడల్ స్కూల్, కమ్మనపల్లి ) త్రిమితీయ చిత్రణ బాలికలు. బి.హేమలత (ఏపీ మోడల్ స్కూల్ కమ్మనపల్లి) ఏకపాత్రాభినయం బాలికలు. ఏ.చరణ్ తేజ (జడ్పీహెచ్ఎస్ పచ్చికాపల్లం) ఏకపాత్రాభినయం బాలురు. వీ. లోహిత కిరణ్మయి (ఎడిఫై స్కూల్, తిరుచానూరు) గాత్ర సంగీతం సాంప్రదాయం బాలికలు.ఏ. మౌనిష (జడ్పీహెచ్ఎస్ పిల్లారిపట్టు) గాత్ర సంగీతం జానపదం బాలికలు. సి.జీవనచంద్ర (జడ్పీహెచ్ఎస్ పచ్చికాపల్లం) గాత్ర సంగీతం జానపదం బాలురు. సి. మాధురి (ప్రభుత్వ బాలికల హై స్కూల్,తిరుపతి) వాద్య సంగీతం మెలోడీక్ బాలికలు. ఎం ధనుష్ కోటి (జడ్పిహెచ్ఎస్ పిల్లారిపట్టు) వాద్య సంగీతం మెలోడీక్ బాలురు. కె. యసశ్రీ (వేద వ్యాస విద్యానికేతన్, పుత్తూరు) నాట్యం సాంప్రదాయం బాలికలు జిల్లాస్థాయిలో ఎంపికైన వీరు ఈ నెల 14 ,15 తేదీల్లో విజయవాడలోని మురళి రిసార్ట్స్, నిడమానూరు, పోరంకి వద్ద హాజరు కావాలన్నారు. రాష్ట్ర పోటీల్లో ఎంపికైన వారికి జనవరిలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.



# మినీ సెంటర్‌ను మెయిన్ సెంట్రల్‌గా మార్చాలి

- లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలి
- సమ్మెలో యూనియన్ గౌరవాధ్యక్షుడు గంగరాజు డిమాండ్

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో నేటి నుంచి సమ్మె చేస్తున్నారని వారి సమస్యల పరిష్కారం చేయాలని మంగళవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్వేటినగరం ప్రాజెక్టు అంగన్వాడీ లు ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోదండన్, ప్రాజెక్టు సిఐటియు యూనియన్ కార్యదర్శి మమత, ఏఐటీయూసీ ప్రాజెక్టు కార్యదర్శి రాధమ్మ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను ఎలా భగ్నం చేయాలని అధికారులతో ఒత్తిడి చేస్తున్నదే తప్ప సమస్యలు ఎలా పరిష్కారం చేద్దామనే ఆలోచనలో లేకపోవడం దుర్మార్గమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేయడం సరింది కాదన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను ఉక్కుపాదంతో మోపిన సందర్భంలో ఆ ప్రభుత్వాలను ఇంటికి పంపించిన చరిత్ర అంగన్వాడీలకు ఉందని ఈ ప్రభుత్వం దానిని మర్చిపోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం అధికారులు ఎన్ని నిర్బంధాలు విధించిన నేటి నుండి నిరవదిక సమ్మె జరిగి తీరుతుందని దాని ఆపడం ఎవరితరం కాదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కంటే అదనంగా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం



అంగన్వాడీలకు గ్రాటివిటీ అమలు చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రకరకాల యాపిల్ పేరుతో అంగన్వాడీలను ఇబ్బందులు గురిచేస్తున్నారు పని భారం పెంచేసి అనారోగ్యానికి గురవుతున్నారు మినీ సెంటర్ ను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని పోరాటాలు చేసి సాధించుకున్న హెల్పర్లను అర్హులైన వారికి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేసి సరుకులు నాణ్యంగా లేకపోవడంతో లబ్ధిదారులు గొడవలు చేస్తున్నారని లబ్ధిదారులు ఆరోగ్యాలు కాపాడే విధంగా నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచించాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమ, వల్లి, నాగమ్మ, చెంచులక్ష్మితో పాటు అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెన్నై విమానాశ్రయంలో చంద్రబాబు నాయుడుకి స్వాగతం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** చెన్నై విమానాశ్రయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు స్వాగతం పలకడానికి ఎదురుచూస్తున్న గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ మరియు డాక్టర్ వి.ఎం థామస్ పెద్ద కుమారుడు డాక్టర్ వి.ఎం.రాహుల్ కుటుంబ సభ్యులు, నగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను రాష్ట్ర ప్రభావశీలుల కమిటీ సభ్యులు భీమినేని చిట్టి బాబు నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య వెదురుకుప్పం మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోహన్ మురళి పాలసముద్రం బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ స్కూల్ కు భోజన పాత్రలు అందజేత



**పుంగనూరు, మేజర్ న్యూస్:**
పుంగనూరు పట్టణంలోని నగరి ప్యాలస్ లోని ఎంపీపీ స్కూల్లో మంగళవారం మధ్యాహ్నం భోజన పథకం కొరకు అవసరమైన భోజన పాత్రలను మాజీ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పూల త్యాగరాజు, స్కూల్ హెచ్ఎం మంజుల, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ చాందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరసన చేపట్టిన న్యాయవాదులు




**పుంగనూరు, మేజర్ న్యూస్:**
చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక కోర్టు ఆవరణ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఏపీ ల్యాండ్ టైటింగ్ యాక్ట్ 2022 రద్దు చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గల్లా శివశంకర్ నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## 14న జిల్లా జూనియర్ త్రో బాల్ జట్టు ఎంపిక

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
ఉమ్మడి చిత్తూరు జిల్లా జూనియర్ త్రో బాల్ బాల, బాలికల జట్టు 14 తేదీ తిరుపతి బాలాజీ కాలనీలోని క్రేన్ బ్రిడ్జ్ స్కూల్ లో ఎంపిక చేపడుతున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరి చీనేపల్లి కిరణ్ కుమార్ తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రంతో పాటు హాజరు కావాలన్నారు. 2005 లో పుట్టిన వారై ఉండాలన్నారు. ఎంపికైన జిల్లా జట్టు ఈ నెల 16, 17 తేదీలలో విజయవాడ ఇంద్ర గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ త్రోబాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారన్నారు.

## ఈ మలుపు మృత్యువుకు దారి

### సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి



నూతుగుంటపల్లి మలుపులో రోడ్డుకు ఇరువైపుల ఎలాంటి ప్రమాద సూచిక బోర్డు లేక చెట్లతో కమ్ముకు పోయిన దృశ్యం

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్**
రామచంద్రపురం మండలంలోని అనుపల్లి పంచాయతీలో గల నూతకుంటపల్లిబివేప కుప్పం రహదారి మలుపు ప్రమాదకరంగా మారింది. ఈ ప్రమాదకర మలుపులో ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నుతుకుంటపల్లి నుండి వేప కుప్పం గ్రామం మీద తిరుపతికి నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిలో వెళ్తుంటాయి. ద్విచక్ర వాహనం నుండి లారీల వరకు వేలాదిగా వెళ్ళే ఈ రహదారిలో నుతుకుంటపల్లి మలుపు వద్ద పెద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది ఇక్కడ రాత్రుల్లో ఈ మలుపు అస్సలు కనబడక నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ మలుపుకు సంబంధించి సూచిక బోర్డులు సైతం లేకపోవటంతో కొత్తగా వచ్చే వాహనాలు ఇబ్బందులు గురి కావడంతో పాటు అదుపు తప్పే ప్రమాదం లేకపోలేదు. కొద్దిగా స్పీడు గా వచ్చే వాహనాలు సైతం ఈ మలుపు వద్ద కంట్రోల్ చేయలేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తే కనీసం సూచిక బోర్డులను గమనించి స్పీడు తగ్గించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించే అవకాశం లేకపోలేదు. దీంతో పాటు మలుపు వద్ద ఎలాంటి విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రుల్లో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అదేవిధంగా స్పీడు బ్రేకర్లు సైతం ఏర్పాటు చేసి వాటికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని నూతుకుంటపల్లి మరియు వేప కుప్పం గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

**-జనసేన లీగల్ సెల్ ప్రెసిడెంట్ అమర్ నారాయణ**

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు పట్టణంలో జనసేన జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాల మేరకు జనసేన లీగల్ సెల్ ప్రెసిడెంట్ అమర్ నారాయణ మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడం ఏంటని ప్రశ్నించారు? వైసీపీ సెక్షన్లు, కాకుండా ఐపిసి సెక్షన్లు అమలు చేయాలని పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు. ఏవైనా పదవులు ఇవ్వాలి అంటే జిల్లా అధ్యక్షులు, పార్టీ హై కమాండ్ నిర్ణయం తీసుకుని అధికారికంగా విడుదల చేస్తారు, అంతే కానీ నియోజకవర్గానికి పెయింట్ ఆఫ్ కాంటాక్ట్ గా ఉన్న వ్యక్తులుకి గానీ ఇతర పదవులు లో ఉన్న వ్యక్తులకు నియమించే హక్కు లేదు, అల నియమిస్తే ఆ కమిటీలను వారి వ్యక్తిగతమైన పదవులుగానే భావిస్తామే తప్ప పార్టీకి సంబంధం లేదు. పీఏసీ చైర్మన్ నుండి నియోజకవర్గ మండల స్థాయి అధ్యక్షుల వరకు అధిష్టానం నిర్ణయించి నియమించిన వ్యక్తులు కాకుండా స్వార్థ,వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని హితువు పలికారు. పార్టీ తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాలన్నారు.ఏడాదిన్నర క్రితం జనసేన పార్టీ హై కమాండ్ నియమించిన నియోజకవర్గ మండలం లోని వారి పేర్లను వినిపించారు. నియోజకవర్గంలోని సదుంకు నాగభూషణం, సోమల సూరిశెట్టి నాగభూషణం,చౌడేపల్లి పురుషోత్తం, పుంగనూరు టౌన్ నరేష్ రాయల్, రూరల్ లో విరుపాక్షి, పులిచెర్లకు మోహన్, రొంపిచెర్లకు రెడ్డి శేఖర్ లు పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తారని తెలిపారు.ప్రజల్లో కానీ, జనసేన సైనికుల్లో గాని అపోహలు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు వెళతామని పార్టీ నీ గౌరవిస్తూ,అధిష్టానం ఎవరిని ఆదేశిస్తే వారికి మా సంపూర్ణ మద్దతునిస్తూ పార్టీ ప్రయోజనాలే ముఖ్యంగా ముందుకు వెళతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పగడాల రమణ, ప్రోగ్రామ్స్ కార్యదర్శి చైతన్య రాయల్, పుంగనూరు రూరల్ అధ్యక్షులు విరుపాక్షి, నాయకులు హరినాయక్, బాలాజీ నాయక్, మురళి రాయల్, నాయుడు లు పాల్గొన్నారు.

## కదలాలంటే నెట్టాల్సిందే

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
బస్సు కదలాలంటే నెట్టల్సిందేనని ప్రయాణికులు అంటున్నారు. ఈ విచిత్రమైన సంఘటన మండల కేంద్రమైన వెదురుకుప్పంలో మంగళ వారం చోటుచేసుకుంది. చిత్తూరు డిపోకు చెందిన ఓ ఆర్ టి సి బస్సు ప్రయాణికు లతో వచ్చి వెదురుకుప్పంలో ఆగింది. ప్రయాణికులు ఎక్కారు. డ్రైవర్ స్టార్ట్ చేయగా బస్సు మో రాయించింది. బస్సు స్టార్ట్ కాకపోవడంతో ప్రయాణికులు బస్సును నెట్టాల్సి వచ్చింది. దీంతో ప్రయాణికులు ఆర్టిసి పై అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. చిత్తూరు-తిరుపతి వయా దేవలంపేట ఆర్టీసీ బస్సులను మంచి కండిషన్ ఉన్న బస్సులను తిప్పాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి మంచి కండిషన్ ఉన్న బస్సులను నడిపే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు కోరుతున్నారు.



బస్సును నెట్టుతున్న ప్రయాణికులు

## బాధలు తీరాలంటే "టీడీపీ"కి పట్టం కట్టాలి

**- పులివర్తి నానిని ఆదరించండి... 2024 ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపించండి - మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న బాధలు తీరాలంటే తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి కోరారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా సోమవారం చంద్రగిరి పట్టణంలోని శ్రీ మూలస్థానమ్మ గుడి వీధి, రెడ్డి వీధి, సాయిబాబా గుడి, దుబాసి వీధి, దిగువ వీధిలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో బాగంగా పులివర్తి సుధా రెడ్డి పర్యటిస్తున్నారు. ముందుగా టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పులివర్తి సుధా రెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేదని స్పష్టం చేశారు. ధరలు తగ్గావన్నా.. సుపరిపాలన కావాలన్నా 2024లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. 2019లో ఓటమి పాలైనా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని"ని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సుధారెడ్డి అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి అర్థం చెపుతారని ధీమా వ్యక్తం చేశారు. అవినీతి పాలనతో చంద్రగిరి అన్ని విధాలా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో చంద్రగిరి కోటపై పసుపు జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధలు తీరాలంటే
# "టీడీపీ"కి పట్టం కట్టాలి..

- మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం...

- పులివర్తి నానిని ఆదరించండి...

2024 ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపించండి...

## - మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**



వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న బాధలు తీరాలంటే తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి కోరారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా సోమవారం చంద్రగిరి పట్టణంలోని శ్రీ మూలస్థానమ్మ గుడి వీధి, రెడ్డి వీధి, సాయిబాబా గుడి, దుబాసి వీధి, దిగువ వీధిలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో బాగంగా పులివర్తి సుధా రెడ్డి పర్యటిస్తున్నారు. ముందుగా టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పులివర్తి సుధా రెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేదని స్పష్టం చేశారు. ధరలు తగ్గావన్నా.. సుపరిపాలన కావాలన్నా 2024లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. 2019లో ఓటమి పాలైనా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని"ని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సుధారెడ్డి అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి అర్థం చెపుతారని ధీమా వ్యక్తం చేశారు. అవినీతి పాలనతో చంద్రగిరి అన్ని విధాలా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో చంద్రగిరి కోటపై పసుపు జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో
## ఏపి ఐటీ శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్

**తిరుమల, మేజర్‌న్యూస్:**



ఎమ్మెల్యేల పని తీరు మార్చుకోక పోతే ఎమ్మెల్యేలను ప్రక్కన పెడుతాంమని ముందు నుండి సీఎం జగన్ చెప్తూనే ఉన్నారని,ఇలాంటివన్నీ టీ కప్పులపై తుఫాన్ లాంటిదని ఏపి ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలియజేశారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ. సీఎం జగన్ నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని స్వామి వారిని ప్రార్ధించడం జరిగిందన్నారు..రాష్ట్రంలో తుఫాన్ బీభత్సం సృష్టించినా దేవుడి దయ వల్ల ఎక్కడా ప్రాణహాని జరగలేదన్నారు. పంట నష్టం జరిగిన ప్రదేశాల్లో స్వయంగా సీఎం పరిశీలించి, రైతులకు గతంలో ఎన్నడూ లేని విధంగా నష్ట పరిహారం చెల్లించినట్లు చెప్పారు.. ఈ నెల 15వ తారీఖున క్యాబినెట్ సమావేశంలో ప్రజలకు అనుకూలంగా, రాష్ట్రంకు మెలు జరిగే విధంగా నిర్ణయాలు తీసుకోబోతున్నాంమని, జనవరి 1వ తారీకు నుండి పింఛను దారులందరికి 3 వేల రూపాయలు అందజేయనున్నాంమని, 15వ తారీఖు నుండి ఆడుతాం ఆంధ్ర కార్యక్రమంకు నాంది పలకనున్నట్లు తెలిపారు.. గతంలో ఏ పార్టీకి ఇవ్వని విధంగా ప్రజలు వైసీపి ఇచ్చిన ఘన విజయం మరే పార్టీకి ఇవ్వలేదన్నారు.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినప్పటి నుండి సీఎం అనేక సందర్భాల్లో ఎమ్మెల్యేలకు చెప్పారని, ఎమ్మెల్యేలు పని తీరు మార్చుకోక పోతే ఎమ్మెల్యేలను ప్రక్కన పెడుతాంమని సీఎం చెప్పారని, 100 రోజుల్లో ఎన్నికలు రాబోతున్న సమయంలో పార్టి నుండి తీసుకునే నిర్ణయాలు తీసుకుంటాంమన్నారు.. ఒకరు భాధ పడ్డారనో, ఒకరి గురించి లక్షమందిని భాధ పెట్టే పని సీఎం ఎప్పుడూ చేయరని, ఇవ్వన్నీ టీ కప్పుల్లో తుఫాను లాంటిది మాత్రమేనని మళ్ళి సద్దుకుంటాయ్ అన్నారు. జగన్ ను సీఎం చేసేందుకు, రాష్ట్ర ప్రజలందరికి మంచి చేసేందుకు కలిసి కట్టుగా అందరం పని చేస్తాంమని ఏపి ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలియజేశారు.

## మామిడి పంట సస్య రక్షణ పై శిక్షణా కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:**



పలమనేరు మండలంలోని అర్ డి ఓ ఆ ఫీ సు మీటింగ్ హాల్ నందు కుప్పం, గుడుపల్లి, శాంతీ పురం,రామకుప్పం, వీ కోట, బైరెడ్డి పల్లి, పలమనేరు, మరియు గంగవరం మండలాల రైతు భరోసా సిబ్బందికి ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో పూత మరియు పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణ పై శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన అధికారి డా డి మధు సూదన రెడ్డి, ఉద్యాన పరిశోధన స్థానం, అనంత రాజు పేట శాస్త్రవేత్త డా,, సందీప్ నాయక్ లు హాజరై నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడిలో పూత కాలం మొదలవుతున్న క్రమంలో పూత అంతా ఒకే సారి రావడా నికి పొటాషియం నైట్రేట్ (13:00:45) 10 గ్రా మరియు అర్కా మాంగో స్పెషల్ 5గ్రా /లీ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పూ మొగ్గ దశలో ఆశించే ప్రధాన చీడ , పీడలు మరియు వాటి నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. పూ మొగ్గ దశ లో మొదటి దఫా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లి మరియు మాంకోజెబ్ 2గ్రా /లీ నీటికి కలిపి పిచికారి చేయాలి. పచ్చి పూత దశలో బ్యూప్రో ఫెజిన్ 1.5 మి లీ ం హెక్సా కో నజోల్ 2 మి లీ ం అజాడిరాక్టిన్ 2 మి లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.తెల్ల పూత దశలో ఎలాంటి మందులు స్ప్రే చేయరాదు. నల్ల పూత దశలో బ్యూప్రో ఫెజిన్ ం అసిఫేట్ 1గ్రా /లీ ం థయోఫీనేట్ మిథైల్ 1గ్రా /లీ నీటికి కలిపి పిచికారి చేయాలి. కాయలు వృద్ది చెందే దశలో నిమ్మ కాయ సైజ్ ఉన్నపుడు కాయలకు కవర్లు కట్టడం వలన నాణ్యమైన కాయలు పొంది మంచి ధర పొందే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అన్నపూర్ణ దేవి ,ఉద్యాన అధికారి లక్ష్మీ ప్రసూన, పుంగనూరు ఉద్యాన అధికారి వరప్రసాద్ మరియు రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తాం

**పలమనేరు, మేజర్ న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని వివిధ యూనియన్ల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర పిలుపుమేరకు అంగనవాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పలమనేరు పట్టణంలో గల ఐసిడిఎస్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నినాదాలు తో కూడిన నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గిరిధర్ గుప్తా, ఏఐటీ యు సీ నాయకులు శాంతి, ఐఎఫ్టియు నాయకులు వెంకటరత్న, సమరశీల అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ సీనియర్ నాయకులు సరస్వతి మాట్లాడుతూ..ప్రతిపాదిస్తూ చర్చలు విఫలం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సీజన్ వ్యాధుల
## అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ పవన్



**గుడిపాల, మేజర్‌న్యూస్:**

గుడిపాల మండల కేంద్రంలో పాప సముద్రం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటింటికి వైద్య సేవలో తెలిపారు .ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ పవన్ తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని డాక్టర్ పవన్ తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు75మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్, చంద్ర, రుక్మిణి ,కవిత, బుజ్జమ్మ ,ప్రభావతి, ,104 ప్రవీణ్ సిబ్బంది,రోగులు పాల్గొన్నారు.

## అభివాదం చేస్తూ...
## ఆప్యాయతను పంచుతూ..!

- హారతులతో ఎదురేగి స్వాగతం

- సమస్యలపై ఎక్కడికక్కడ నిర్ణయం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**



చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ పరిధిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారు డు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. మంగళవారం పాకాల వారిపల్లి, అమాసవారి పల్లి, కోనంగి వారిపల్లి, జక్కలవారిపల్లి రవణప్పగారిపల్లి, పాతపేట అంబేద్కర్ కాలని బోడిగుట్ట వారిపల్లి, ఇర్విశెట్టివారిపల్లి, తువ్వశేనుపల్లి, యస్టికాలని, తూర్పుపల్లి, గడ్డక్రిందపల్లి గ్రామాల్లో పర్యటించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. ప్రతి పల్లెలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమం స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి కళ్లకు కనబడుతోందన్నారు.

**అడుగడుగునా నీరాజనం...**

పనపాకం పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అడుగడుగునా జనం నీరాజనం పలికారు. స్థానిక సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లగా తక్షణం పరిష్కరించాలని అక్కడి అధికారులకు సూచించారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి స్థానిక అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరించేలా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

సూర్య
www.suryaa.com



# ఎనర్జీ అసిస్టెంట్ సెక్రెటరీలను సచివాలయం ఉద్యోగులుగా గుర్తించాలి

**- ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్**

**పలమనేరు, మేజర్ న్యూస్:**

గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ సెక్రటరీ లను సచివాలయ ఉద్యోగులు గా గుర్తించాలని ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు.అందులో భాగంగా మంగళవారం సమస్యలతో కూడిన డిమాండ్లను ట్రాన్సకో ఎడిఏ చిన్నబ్బ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులగా గుర్తించి పాత సర్వీస్ రూల్స్ అమలు చేస్తూనే వారికి చెల్లించే ఇతర అలవెన్సులు ఇవ్వాలని,ప్రొబిషన్ డిక్లరేషన్ జి.యస్.డబ్ల్యు.యస్. ద్వారానే చేసి ఎస్. ఆర్. లు ఓపెన్ చేయవలెనని, సచివాలయ ఉద్యోగులు మాదిరిగానే 010 ప్రజరీ ద్వారా వేతనాలు చెల్లించాలి.గ్రామ, వార్డు సచివాలయ జాబ్ చార్టను మేపే అనుసరించే విధంగా ఆదేశాలు ఇచ్చి. ఎనర్జీ అసిస్టెంట్/సెక్రెటరీలను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలి. ఈ రోజుటి వరకు అమలు కానీ సి ఎల్,ఇ ఎల్,మెడికల్ ఇతర సెలవులను వారు సచివాలయ ఉద్యోగులకు ది. 25-09-2020 నుండి అమలు చేస్తున్నారు. అదే విధంగా మాకు అమలు చేయాలి. కేటాయించిన సచివాలయ పరిధిలోనే పనిచేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి. ఇ.హెచ్.యస్., హెల్త్ కార్డులను మంజూరు చేయాలి.ఈ పి ఎఫ్ కాకుండా, సచివాలయ ఉద్యోగుల మాదిరిగానే జి పి ఎస్అ మలు పరచాలి. విద్యుత్



కమీషన్స్, యం.పి.డి.ఓ మరియు విద్యుత్ అధికారలకు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో వినతి. 11,12 డిసెంబరు 2023 మంత్రులకు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్యాహ్నం భోజన విరామ సమయంలో వినతి,15, 16 డిసెంబరు 2023 కలెక్టరులకు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో వినతి.18 నుండి 23 డిసెంబరు 2023 వల్ల రిబ్బన్ ధరించి విధుల హాజరవుట. 2023 డిసెంబరు 26 నుండి సచివాలయ కేంద్రంగా విధులను నిర్వర్తించుట తదితర కార్యాచరణతో ముందుకు వెళ్తున్ననామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ పరిధి లోని ఎనర్జీ అసిస్టెంట్ సెక్రటరీలు పాల్గున్నారు.

## 17న విద్యార్థులకు భగవద్గీత కంఠస్థం పోటీలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**

ఈనెల 23న గీతా జయంతి సందర్భంగా హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 17న ఆదివారం అన్నమాచార్య కళామందిరంలో భగవద్గీత కంఠస్థం పోటీలు జరుగనున్నాయి. జిల్లా లోని పాఠశాలల విద్యార్థులకు భగవద్గీత మూడో అధ్యాయం కర్మయోగంలో పోటీలు నిర్వహిస్తారు. 6, 7 తరగతుల విద్యార్థులు ఒక విభాగంగాను, 8, 9 తరగతుల విద్యార్థులు మరో విభాగంగాను పోటీలు నిర్వహిస్తారు. అదేవిధంగా, 700 శ్లోకాలు కంఠస్థం వచ్చిన వారిలో 18 సంవత్సరాల లోపు ఉన్నవారికి ఒక విభాగంగాను, 18 సంవత్సరాలు పైబడినవారికి మరో విభాగంగాను పోటీలు జరుగనున్నాయి. ఆసక్తి గల విద్యార్థులు 17వ తేదీ ఉదయం 9 గంటలకు అన్నమాచార్య కళామందిరానికి చేరుకోవాల్సి ఉంటుంది. ఆయా పాఠశాలలు ప్రతిభ గల ఐదుగురు విద్యార్థుల వివరాలను డిసెంబరు 13వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అన్నమాచార్య కళామందిరం లేదా శ్వేత భవనంలోని హిందూ ధార్మిక సంస్థల కార్యాలయంలో సమర్పించాలని కోరడమైనది.ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రూ.1000/-, రూ.750/-, రూ.500/- ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులతోపాటు ప్రశంసాపత్రం అందజేస్తారు. గెలుపొందిన విద్యార్థులకు డిసెంబరు 23న గీతాజయంతి రోజున బహుమతులు ప్రదానం చేస్తారు. ఇతర వివరాలకు 9676615643 నంబరులో సంప్రదించగలరు.

### శ్రీకపిలేశ్వరాలయంలో ముగిసిన హెూమ మహెూత్సవాలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

స్థానిక శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు నిర్వహించిన హెూమ మహెూత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఉదయంశ్రీచండికేశ్వర స్వామివారి హెూమం జరిగింది. అనంతరం మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతి అభిషేకం, కలశాభిషేకం, త్రిశూలస్నానం, అంకుర విసర్జన నిర్వహించారు. సాయంత్రం లక్షదీపారాధన, పంచ మూర్తులైన శ్రీవిఘ్నేశ్వరస్వామి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి, శ్రీకపిలేశ్వరస్వామి, శ్రీకామాక్షి అమ్మవారు, శ్రీచండికేశ్వర స్వామి వారికి ఆరాధన చేపడతారు. ఆ తరువాత పంచమూర్తులను పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

12సీటీఆర్36 అన్నదానం చేస్తున్న టిడిపి శ్రేణులు.

పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

గుడిపాల. మేజర్ న్యూస్:

గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 152వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పేద ప్రజలు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. అన్నా క్యాంటీన్ కు భోజనం వితరణ పెయిన్ పల్లి గ్రామపంచాయతీకి చెందిన లహరి జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులచే వారిచే భోజన విస్తరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోజనం తిన్న తర్వాత లహరి ప్రతి ఒక్కరూ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ చౌదరి ,మండల ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ , కార్యదర్శి కిట్టు టలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి క్రీడా మైదానాలు పై...

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి ఇప్పటికే క్రీడా సామాగ్రి ఆయా ప్రాంతాలకు చేరుకున్నాయని వెంటనే అప్లోడ్ చేసే కార్యక్రమం పూర్తి చేయాలని అదేవిధంగా ఈవోపీఆర్డీలు ఎంఈఓ లు ఫిజికల్ డైరెక్టర్లు సమన్వయంగా క్రీడలు నిర్వహించు క్రీడా మైదానాలను పరిశీలించి సంసిద్ధంగా ఉంచాలని అన్నారు. ఇంకా క్రీడాకారుల చేరికకు రేపటి వరకు సమయం ఉన్నందున రిజిస్ట్రేషన్ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిస్ప్లే బోర్డుల ఏర్పాటు ప్రక్రియ 13వ తేదీ సాయంత్రం లోపల పూర్తి చేయాలని అన్నారు. అసైన్మెంట్ పట్టాల ప్రక్రియకు సంబంధించి వి ఆర్ ఓ లాగిన్ లో పరిశీలనకు రావడం జరిగిందని రెండు రోజుల లోపల వాటిని పరిశీలన చేసి పూర్తి చేసి పంపాలని అన్నారు. ఇందుకోసం అర్హులు అనర్హులుగా తేల్చేందుకు ఫార్ములా ఇవ్వబడిందని ఆ ఫార్ములా ప్రకారం పూర్తి చేయాలని అన్నారు.

## ఓటర్ దరఖస్తులు క్రమబద్ధీకరించండి

### : ఓటర్ నమోదు అధికారి హరిత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



ఓటర్ దరఖాస్తులు క్రమబద్ధీకరించి, పెండింగ్ క్లైమ్స్ ను క్షుణ్ణం గా పరిశీలించి మరో రెండు రోజుల్లోపు పూర్తి చేయాలని ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నియోజకవర్గం ఓటర్ నమోదు సూపర్ వైజర్లు, అదనపు సూపర్ వైజర్లతో ఓటింగ్ నమోదు అధికారి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బిల్వోల దగ్గర ఎలాంటి పెండింగులు వుండరాదని, బిల్వోల దగ్గర వున్న ఫారమ్ 6,7,8 క్లైమ్స్ మొత్తం మీ పరిధిలో విచారించి, పూర్తి వివరాలతో కార్యాలయానికి మరో రెండు రోజుల్లోపు సమర్పించాలన్నారు. కొత్తగా నమోదు అయిన ఓటర్ల వివరాలు అన్ని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వున్నాయా అని మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.

## రైతు సంక్షేమానికి పెద్ద పీట

### ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ

**పలమనేరు మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వం లో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ తెలిపారు.బుధవారం పట్టణంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కనే రూ.19లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సహకార పరపతి సంఘం (%ూబాజూ%) భవనాన్ని జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు డి సి సి బి చైర్మన్ రెడ్డెమ్మ కృష్ణమూర్తి తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతు సంక్షేమానికి శాశ్వత భవనం నిర్మించడం జరిగిందనన్నారు.అలాగే రైతన్నలకు రుణాలు, విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోలుతో పాటు మరిన్ని సేవలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలియజేసారు.కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి సుధాకర్, వైసిపీ రాష్ట్ర కార్యదర్శి మొగశాల కృష్ణమూర్తి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి వై సిపీ పట్టణ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్,నాయకులు మురళీకృష్ణ,ప్రహ్లాద,రమేష్ రెడ్డి,బాగారెడ్డి,తదితరులు పాల్గున్నారు

## గర్భిణీలకు కేంద్ర పథకాలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్

### గర్భవతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:**



మండలంలోని పార్లపల్లి, కొత్తపాలెం గ్రామాలలో వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై గర్భవతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య సిబ్బంది మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలపై గర్భవతులు అవగాహన కలిగి ఉండాలని ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన అనే కార్యక్రమం ద్వారా ప్రతి గర్భవతికి మొదట కాన్పుకు 5000 రూపాయలు రెండవసారి ఆడబిడ్డ జన్మిస్తే మరో 5000 వారి అకౌంట్లో జమ చేయబడుతుందని తెలియజేశారు. అదేవిధంగా వివిధ పథకాలపై అవగాహన కొరకు మండల వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## క్రీడలు శారీరక మానసిక సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం

### : విసి డాక్టర్ దేపురు భారతి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



విద్యార్థులు శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు ఒత్తిడిని జయించి సంపూర్ణ ఆరోగ్యంతో మంచి ఫలితాలు సాధించడానికి క్రీడలు దోహదపడతాయని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దేపురు భారతి తెలిపారు. శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వేదికగా, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండో విడత అంతర్ కళాశాలల, క్రీడలు, ఆటలు, సాహిత్య సాంస్కృతిక సమ్మేళనం 2023-24 మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దేపూరు భారతి ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు క్రీడలు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మక్కువ పెంచుకోవడం ద్వారా మానసిక శారీరక దారుఢ్యం తో పాటు, సృజనాత్మకత పెంపొందించబడుతుందన్నారు.మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవడం, విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం తద్వారా సమాజం సమ్మిళిత అభివృద్ధికి దారితీస్తుందని తెలిపారు. అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ డా.పి.సాంబశివరావు మాట్లాడుతూ ఈ క్రీడల సజావుగా జరగడానికి కళాశాలలో తగిన ఏర్పాట్లు చేశామని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలలో జరిగే ఈ సమ్మేళనానికి ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ, వ్యవసాయ ఇంజినీరింగ్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలకు చెందిన 678 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు.

## వేడుకగా నడివీధి గంగమ్మ జాతర



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో నడివీధి గంగమ్మ జాతర మంగళవారం వేడుకగా నిర్వహించారు. పల్లి వీధి, గాంధీ రోడ్డు యాదవ వీధి కొర్లగుంట పెద్ద కాపు వీధి తో పాటు నగరంలో పలు ప్రాంతాలలో అడివిది గంగమ్మ జాతర చేపట్టారు. భక్తులు నడివీధిలో గంగమ్మను విశేష అలంకరణలతో నిలిపారు. అమ్మవారికి అంబళ్ల పోసి హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

**సునీల్ చక్రవర్తి ఆధ్వర్యంలో నడివీధి గంగమ్మ జాతర....**
స్థానిక పల్లివీధిలోని నడివీధి గంగమ్మ జాతర అత్యంత వేడుకగా నిర్వహించారు. రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు సునీల్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఉదయం గంగమ్మను కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు పెద్ద ఎత్తున అంబళ్లు సమర్పించారు. రాత్రికి నడివీధి గంగమ్మకి కుంభం సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు.
ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నడివీధి గంగమ్మకు ప్రత్యేకంగా కొలువు తీర్చి పూజలు చేసి అంబళ్లుతో అమ్మవారికి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అలాగే రాత్రికి అమ్మవారికి కుంభం వేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. పూర్వకాలంలో ఊరిలో మసూచి, కలరా వంటి అంటూ రోగాలు ప్రబలకుండా నడి వీధి గంగమ్మ జాతర చేయడం చేయడం ఆనవాయితీగా వస్తుందిన్నారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కార్పొరేటర్ నరసింహాచారి, వేషాలమ్మ ఆలయ మాజీ చైర్మన్ బొడ్డు అశోక్, శివారెడ్డి నాయకులు సురేషు, నరేంద్ర, మురళి పాల్గొన్నారు.

## పారదర్శకంగా కులగణన చేపట్టాలి

**: నాగరాజు గౌడ్**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



రాష్ట్రంలో చేపడుతున్న కులగణనను పారదర్శకంగా చేపట్టి, కులగణనతో బీసీల లెక్క తేల్చాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కల్లూరు నాగరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. కులగణనపై సుదీర్ఘంగా బీసీలు పోరాటం చేస్తున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని వాపోయారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కులగణనకు అసెంబ్లీలో ఆమోదం ముద్ర వేయడం అభినందనీయమన్నారు. కుల గణన నేపథ్యం లో రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకు అతీతంగా సమగ్రమైన నివేదికతో కుల గణన చేపట్టి సహకరించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ కుల గణనలో జిల్లాల వారీగా ఏ జిల్లాలో ఏ కులస్తులు ఉన్నారో తెలియజేయాలన్నారు. అలాగే దేశంలో జాతీయ స్థాయిలో జరిగే సరైన పద్ధతిలో కుల గణన చేపట్టాలని, ప్రజలకు అందాల్సిన హక్కుల్ని అందేలా చూడాల న్నారు. కొన్ని రాష్ట్రాలలో ఇంకా కులగణన ప్రారంభించలేదని, దేశంలోని లాభాలు 66% బీసీలు ఉన్నారని, కులాల వారీగా బీసీలు ఎంతమందిని ఉన్నారో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎస్ఎఫ్ఐ పట్టణ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ శ్రీకాళహస్తి డివిజన్ మహాసభల సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భగత్ రవి ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. పట్టణాధ్యక్షుడిగా చుట్టు గురువయ్య, కార్యదర్శిగా హరీష్, ఉపాధ్యక్షులుగా మోహన్, అశ్రఫ్, సహాయ కార్యదర్శులుగా లోకేష్, సతీష్, కుమార్‌లతో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో విద్యార్థి, విద్యారంగా సమస్యలపై పోరాడుతామని స్పష్టం చేశారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితా ముద్రణకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**- చిత్తూరు టీడీపీ నాయకులు డిమాండ్**

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**
తప్పులు లేని ఓటర్ల జాబితా ముద్రణకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని చిత్తూరు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ అధికారులు ఎన్నికల ప్రక్రియలో భాగంగా తప్పులు లేని ఓటర్ల జాబితా మరియు ఓటుకు అర్హత కలిగిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించే బాధ్యతను ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి పాటించాలని ఆదేశాలు జారీ చేస్తే ఈ ఆంధ్రప్రదేశ్ లో ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో చాలామంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులు నిబంధనలకు త్రిలోదకాలు ఇచ్చి అధికార వైసీపీ పార్టీకి తొత్తులుగా మారి అర్హత కలిగిన ఓటర్లను జాబితా నుండి తొలగించడం, అర్హత లేని వారికి ఓటు హక్కును కల్పించడం, వేల సంఖ్యలో బినామీ ఓటర్లను జాబితాలో చేర్పించడం, చెట్లకు ఓట్లు, బీరువాలకు ఓట్లు, తలుపులకు ఓట్లు, జీరో నెంబర్లు తో పదుల సంఖ్యలో ఓట్లు నమోదు చేయడం, ఒకే కుటుంబంలోని ఓట్లు పక్క బూతుల్లోకి, పక్క వార్డులోకి మార్చి నమోదు చేయడం, చనిపోయిన ఓట్లను జాబితాలో అలాగే ఉంచి ముసాయిదా జాబితాను ముద్రించడం, గ్రామాలలో లేని వారికి ఉన్నట్లుగా ఓటు హక్కును కల్పించడం, ఉన్న వారి ఓటును



చిత్తూరు టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

తొలగించడానికి అనేక కుట్రలు చేయడం, గతంలో జరిగిన ఎన్నికలలో ఐదవ తరగతి, పదవ తరగతి చదవని వారికి కూడా పట్టభద్రులుగా, డిగ్రీలు, చదివినట్లుగా బోగస్, తప్పుడుగా వేల సంఖ్యలో ఓటు హక్కు కల్పించి అడ్డదారులు ఎన్నికలలో గెలవడం, ఈ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు, వైసిపి నాయకులకు సిగ్గుశరం ఉందా అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు అసహ్యించుకుంటున్నారు, ప్రజలకు రక్షణగా అండగా నిలిచి ప్రజాస్వామ్యాన్ని వ్యవస్థలను పరిరక్షించాల్సిన ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు ఇలా దిగజారి తప్పులు చేస్తే ప్రజల స్వేచ్ఛ జీవనానికి ప్రమాదకరం కాదా, గత మూడు నెలలుగా జరిగిన ఎన్నికల ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియలో ప్రధాన పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాధ్యతగా ఓటర్ల జాబితాలలోని బినా మీ ఓటర్లను, బోగస్ ఓటర్లను, చనిపోయిన వారి ఓటర్లను, గుర్తించి ఆధారాలతో సహా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా తప్పు చేసిన అధికారులు పైన చర్యలు తీసుకోకపోగా యధావిధిగా చాలా గ్రామాల్లో మళ్లీ ఆన్లైన్ ఓటర్ల జాబితాలో తప్పుడు బినామీ ఓటర్లు చాలావరకు యధావిధిగా కనబడుతున్నాయి, ఇదిలా ఉండగా 2024 వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో వైసిపి పార్టీ ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకులు ఓటర్ల జాబితాలో నిజమైన అర్హత కలిగిన ఓటర్లను, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించాలని దురుద్దేశంతో ఫామ్ 7 క్లైములను వేల సంఖ్యలో ఆన్లైన్లో అప్లై చేయడం ఈ వైసీపీ పార్టీ నాయకుల పిరికితనానికి నిదర్శనం కాదా అన్నారు. తప్పు చేసిన ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా పశ్చాతాపడి జనవరి 5వ తారీఖున ముద్రించే ఓటర్ల జాబితాలో తప్పులు లేని ఓటర్ల జాబితా ముద్రణకు మీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని వ్యవస్థను కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మళ్లీ తప్పులు చేస్తే అలాంటి అధికారుల పైన న్యాయస్థానాల్లో కేసులు వేసి కోర్టు ముందు దోషులుగా నిలబెట్టి శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, పార్లమెంటు తెలుగు రైతు కార్యదర్శి జైపాల్, అనంతపురం సర్పంచ్ శ్యామ్, పార్లమెంటు క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

# మలేరియా వ్యాధుల పట్ల జాగ్రత్త లు తప్పనిసరి

**- జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు**

**పలమనేరు, మేజర్ న్యూస్:** మండలంలోని కేటల్ ఫారం రాజీవ్ నగర్ నందు అనుమానిత మలేరియా కేసును జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు మంగళవారం సందర్శించారు. వారికి మలేరియా వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగినది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమతెరలు వాడాలని దోమ లార్వాలను నాశనం చేయాలని ప్రతి ఒక్కరూ ఇంటి లోపల బయట నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రతి వారము ఫ్రైడే డ్రై డే పాటించాలని సూచించడం జరిగినది తర్వాత కొలమాసనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించి ల్యాబ్ లోని రికార్డులను పరిశీలించడం జరిగినది ఫీల్డ్ స్టాఫ్ తప్పనిసరిగా ఆరోజు తీసిన రక్త పూతలను ఆరోజు లేబరేటరీ పంపించాలని సూచించడం జరిగినది ల్యాబ్ టెక్నీషియన్ కు తప్పనిసరిగా ఆరోజే స్టీన్ చేయాలని వాటి ఫలితాలను ఆరోజే డిక్లేర్ చేయాలని సూచించడం జరిగినది ఇందులో ఎటువంటి అలసత్వము వహించిన చర్యలు తీసుకొని స్టాఫ్ కి సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జయశంకర్ మరియు ఆరోగ్య సిబ్బంది మధు పవిత్ర అనూష ఆశ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో తెలంగాణ డెప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క

**తిరుమల, మేజర్‌న్యూస్:** డిసెంబరు 28వ తారీఖున కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రారంభిస్తాంమని, తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ డెప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క తెలియజేశారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో తెలంగాణ డెప్యూటీ సీఎం భట్టీ



విక్రమార్క కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ. శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి కృతజ్ఞతలు తెలియజేసేందుకు తిరుమలకు రావడం జరిగిందని, తెలంగాణ ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు కావాలని ప్రజల కోసం పాలన ఉండాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆర్థిక, విద్యుత్ శాఖలపై ఆధారపడి ఉంటుందని, రాష్ట్రంలో ఉన్న ఆటంకాలాన్ని అధికమించి సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల ముందు ప్రవేశ పెట్టడం జరిగిందని, ఇప్పటికే మహాలక్ష్మి గ్యారెంటీ సంబంధించి ఫ్రీ బస్సు రైడ్ ను ప్రారంభించడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల రూపాయలకు పెంచుతూ నిర్ణయం తీసుకుని,పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. డిసెంబర్ 28వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజున మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభిస్తామని, ఎన్నికల సందర్భంగా ఆగిపోయిన రైతుబంధు కార్యక్రమంను తిరిగి ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా రైతు భరోసా అమలు చేయడానికి విధివిధానాలు త్వరలోనే ఖరారు చేస్తున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు, నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

## జగనన్నతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం



తాటిమాకులపల్లి పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి పార్టీ శ్రేణులు

**పెనుమూరు, మేజర్ న్యూస్**

ఆంధ్ర రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. పెనుమూరు మండలం, తాటిమాకులపల్లి సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జగనన్న ప్రభుత్వంలో అందిన పథకాలను ఈఓపిఆర్డీ మహేశ్వర్ రెడ్డి సవివరంగా వివరించారు. అనంతరం మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి సచివాలయం దగ్గర సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్ప్లే బోర్డును, అత్తిమాకులపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కన్వీనర్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి పదిమంది కార్యకర్తల గృహాలను సందర్శించి, గత ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసపూరిత హామీలను ఎండగడుతూ, మన జగనన్న ప్రభుత్వంలో నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనోహర్, జేసీఎస్ మండల కన్వీనర్ హరికృష్ణ, మండల రైతు కమిటీ అధ్యక్షుడు లక్ష్మీపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, బీసీ సెల్ అధ్యక్షుడు నీలా పండరినాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాము, యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, నాయకులు లక్ష్మీపతి, మునిరాజా, కోటకొండ హరి, మల్లయ్య, శ్రీహరి, యతీశ్వర్ నాయుడు, డి ఎస్ ఆర్ (బ్రిక్) రాజారెడ్డి, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, గృహసారథులు, వాలంటీర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సమ్మెకు దిగిన అంగన్వాడీ కార్యకర్తలకు



**శాంతిపురం మేజర్ న్యూస్**

శాంతిపురం మండల కేంద్రంలో అంగనవాడి కార్యకర్తలు, అంగన్వాడి హెల్పర్స్, మినీ అంగన్వాడీ టీచర్స్ స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు మంగళవారం ఏపీ అంగన్వాడి వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ సిఐటియు వారి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న 11500 జీతం నుండి, ప్రభుత్వం నెలకు 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల వరకు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, సర్వీస్ లో ఉండి చనిపోతే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యాలు కల్పించాలని వారు తెలిపారు. ప్రభుత్వం మా కోరికలను ఆలోచించి తగు న్యాయం చేయగలరని, లేకుంటే రాష్ట్రం మొత్తం కలసి ధర్నా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.

# నేడు తిరుపతికి సీఎం జగన్

### పటిష్ట భద్రత ఏర్పాట్లతో కాన్వాయ్ రిహార్సల్ ఏర్పాట్లు సమీక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్** : 13వ తేదీన శ్రీసిటీ ఎండీ రవి సన్నా రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు హాజరవనున్న నేపథ్యంలో సీఎం పర్యటనలో చిన్నపాటి లోపలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు తిరుపతికి పర్యటన నేపథ్యంలో భద్రతా పరమైన ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణ రెడ్డి ఇతర శాఖల అధికారులతో మంగళవారం తాజ్ హోటల్లో సమీక్ష నిర్వహించి, భద్రతా పరమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో డేగ కన్ను లాంటి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి తిరుగు ప్రయాణం అయ్యే వరకు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా గట్టి భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని సమన్వయపర చుకుంటూ ప్రణాళికా బద్ధంగా, సమిష్టిగా ముందుకు వెళ్లి ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి



పర్యటనను విజయవంతం చేయుటకు విశేష కృషి చేస్తామన్నారు. రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుపతి శివారులోని తాజ్ హోటల్ వరకు రోడ్డుకు ఇరువైపులా బాంబు డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులతో జల్లెడ పడుతున్నాము. ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యేంతవరకు నిరంతరం కొనసాగుతుందన్నారు. ప్రత్యేక మైన కార్యాచరణతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని పోలీసులకు సూచనలు చేశారు. వైద్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులెన్స్, సేఫ్ హౌస్, సేఫ్ హాస్పిటల్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కులశేఖర్ శాంతిభద్రత, లక్ష్మీనారాయణ రెడ్డి సాయుధ దళం, రాజేంద్ర సబ్, డీఎస్పీలు గిరిధర ఎస్బీ, యశ్వంత్ చంద్రగిరి, భవ్య కిషోర్ రేణిగుంట, సురేంద్ర రెడ్డి తిరుపతి, ఇతర శాఖల అధికారులు, రేణిగుంట ఎయిర్పోర్ట్ అధికారులు, తాజ్ హోటల్ అధికారులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి పర్యటన ఇలా...**

శ్రీసిటీ ఎండి రవి చెన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ తిరుపతి సమీపంలోని తాజ్ హోటల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. బుధవారం సాయంత్రం 5:05 గంటలకు ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన 5:30 గంటలకు తాజ్ హోటల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కు హాజరవుతారు. సాయంత్రం 6:5 నిమిషాలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని గన్నవరం బయలుదేరి వెళ్ళనున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



ఎస్‌జీఎస్ఎం హైస్కూల్ 1962-68 ఎస్ఎస్ఎల్సీ చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక సమావేశం మంగళవారం కేటీ రోడ్డులోని ఓ ప్రైవేట్ హాల్లో నిర్వహించారు. సుమారు 55 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుతం రాష్ట్రంతో పాటు రాష్ట్రేతర ప్రాంతాలల్లో ఎంతో ఉన్నత స్థానాల్లో బాధ్యతలు నిర్వహించిన వారు, పదవీ విరమణ పొందిన వారు ఉన్నారు. ఎంత ఎదిగినా, చిన్ననాటి స్నేహాన్ని స్మరించుకొని ఆత్మీయంగా కలవాలనే ఆకాంక్షతో పూర్వ విద్యార్థులైన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, డాక్టర్ వైఎస్. శర్మ రిటైర్డ్ మేజర్ జనరల్, రిటైర్డ్ ఏఎస్పీ జి.నారాయణస్వామి, ఎస్.మృత్యుంజయ సంయుక్తం ఆలోచనతో ఈ పూర్వ విద్యార్థుల కలయిక చేపట్టారు. ఈ సమావేశానికి తిరుపతితో పాటు బెంగళూరు, హైదరాబాదు, భూపాల్, నున్న పూర్వ విద్యార్థులు మొత్తం 40 మందికిపైగా కలిసి ఆత్మీయతతో పలకరింపులు, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనందభరితులయ్యారు. పాఠశాల స్థాయిలో కలిసి చదివిన తమ సహచరులను చూసి పరిచయం చేసుకుంటూ ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఒకరికొకరి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆత్మీయతలను పంచుకున్నారు.

## వాహనదారులు రికార్డులు తప్పనిసరిగా కలిగి వుండాలి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



వాహనదారులు రికార్డులు తప్పనిసరిగా కలిగి వుండాలని ఎస్ఐ క్రిష్ణయ్య తెలిపారు. మండలంలోని రొంపిచెర్ల క్రాస్ లో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ వాహనదారులు రికార్డులను తప్పనిసరిగా వుంచుకొని వాహనాలు నడపాలని కోరారు. ఆర్సీ, లైసెన్సు, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రికార్డులు లేకుండా వాహనాలు నడిపితే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మైనర్లకు వాహనాలు నడిపితే వాహన యజమానులపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో వుంచుకొని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు మధుసూదన్ రెడ్డి, దావూద్ బాషా, కానిస్టేబుల్ వేణు, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ వర్సెస్ మండల కన్వీనర్ మాటల యుద్ధం

- వైసిపి లో వర్గ పోరు బహిర్గతమైన విభేదాలు
- రసాభాసగా ముగిసిన మళ్లీ జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

**పెనుమూరు, మేజర్ న్యూస్** : వైసిపి వర్గ పోరు బహిర్గతమైన విభేదాలు తో రసాభాసగా మళ్లీ జగన్ ఎందుకు కావాలి ముగింపు కార్యక్రమం తాటిమాకుల పల్లి పంచాయతీలో నాయకుల మధ్య వర్గ పోరు మరోసారి బొగ్గుమంది. మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలు సాక్షాత్తు మండల ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి వర్సెస్..... మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి మధ్య ఒక్కసారిగా వర్గ పోరు బహిర్గతమైంది. గత ఏడాది కాలం నుండి నివురు గప్పిన నిప్పుల ఉన్న వైసిపి వర్గ పోరు మంగళవారం ఒక్కసారిగా బహిర్గతం కావడంతో నాయకుల మధ్య బాహాబాహీ లాగా తలపడ్డారు. ఆరోపణలు ప్రతి ఆరోపణలతో మళ్లీ జగన్ ఎందుకు కావాలి ముగింపు కార్యక్రమం రస బసగా సాగింది. పెనుమూరు మండలంలోని తాటి మాకుల పల్లి పంచాయతీలో మళ్లీ జగన్ ఎందుకు కావాలి ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల వైకాపా నాయకులు స్థానిక మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో



కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మండల ఈవో పి ఆర్ డి మహేశ్వరరావు జగనన్న ప్రభుత్వ అభివృద్ధి పథకాల వివరాలను సమావేశంలో వివరిస్తూ ఉండగా సమావేశ మధ్యలో జగనన్న మళ్ళీ ఎందుకు కావాలి కార్యక్రమానికి వచ్చిన ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గోవింద్ రెడ్డి, జడ్పిటిసి దొరస్వామి యాదవ్ లు సమావేశానికి ఎంపీపీ రాకుండా సమావేశం ఎందుకు... ప్రారంభించా రంటూ అధికారిని నిలదీశారు. దీంతో అక్కడే ఉన్న పంచాయతీ సీనియర్ నాయకుడు లక్ష్మీపతి, మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి ఎంసీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్ లు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలతోనే తాను మండల కన్వీనర్ గా కొనసాగుతూ ఉన్నానని, అయితే ఎంపీపీ భర్త సురేష్ రెడ్డి తాను మండల కన్వీనర్ అంటూ పలు సంక్షేమ పథకాల శిలాఫలకాల్లో తమ పేరును వేసుకోవడం ఎంతవరకు సమంజసం అని వారు ఎంపీపీని ప్రశ్నించారు. అదేవిధంగా మండలంలో నియోజక వర్గ ఎమ్మెల్యే నారాయణస్వామి అభివృద్ధి పథకాలు చేపడుతూ ఉంటే దానికి విరుద్ధంగా అభివృద్ధి పథకాన్ని అడ్డుకోవడమే కాకుండా మండలంలో జరుగుతున్న సమావేశాలలో వర్గ విభేదాలు ఎందుకు పాల్పడుతున్నారంటూ వారు ప్రశ్నించారు. ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వర్తిస్తాయని మండలంలో వర్గ విభాగాలు సృష్టించింది మీరే అంటూ తీవ్రంగా ఆరోపించారు. దీంతో తాటిమకులపల్లి పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్గ విధాల మధ్య నాయకుల మాటలతోటాలతో ఒక్కసారిగా వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. ఈ వర్గ విభేదాలతో మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ఎంత మేరకు ప్రజల్లో ముందుకెళ్తారనేది వేచి చూడాల్సి ఉంది.

# నాయీబ్రాహ్మణలను పాలకులు చేసిన సీఎం జగన్

## ఆదరించిన సీఎం జగన్ అండగా నిలిచి అభివృద్ధి చెందుదాం

## సంక్షేమ పథకాలతో నాయీబ్రాహ్మణుల అభ్యున్నతి

## నాయీబ్రాహ్మణ సేవా సంఘు రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధవటం యానాదయ్య పిలుపు



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ల దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న్యాయ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించి వారికి పాలనాధికారాలు కల్పించి ఆదరించి చరిత్ర సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఏపీ నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యులు సిద్దవటం యానాదయ్య తెలియజేశారు. మంగళవారం తిరుపతిలోని ఓ ప్రవేటు హొటల్లో ఏసీ నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాజకీయ అవకాశాలు వంటి అంశాలపై చర్చించారు. అలాగే నాయీబ్రాహ్మణుల సమస్యలపై తగిన సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల కష్టాలను గుర్తించి నవరత్నాలకు సంబంధం లేకుండా నాయీబ్రాహ్మణ వృత్తి దారులకు 200 కోట్లు ఖర్చు చేశారన్నారు. అంతేకాక గవర్నర్ ఆర్డర్ తో ప్రత్యేకంగా శాసనసభ ఆమోదంతో ప్రత్యేక జీవో తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తం 5 లక్షలపై ఆదాయం ఉన్న 1156 ఆలయాల్లో పాలక మండలిలో ఒక నాయీబ్రాహ్మణుడికి స్థానం కల్పించి పాలనాధికారం అందించారన్నారు. టీటీడీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టీటీడీ బోర్డులో స్థానంతో పాటు కుప్పం వర్శిటీలో వీసీ పదవి, వివిధ విభాగాలలో నామినేటెడ్ పదవులు కల్పించి నాయీబ్రాహ్మణులకు రాజకీయ ఎదుగుదలకు బాటలు వేశారని తెలిపారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన అనేక ప్రభుత్వాలు నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి చేసింది ఏమి లేదన్నారు. గత టీడీపీ పాలనలో మొక్కుబడిగా చేతి వృత్తి పరికరాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. తమ కష్టాలను తీర్చి అదుకోవాలని కలిసి విజ్ఞప్తి చేస్తే మంగళవారికి ఎంత ధైర్యం తాట తీస్తా అంటూ అవహేళన చేస్తూ నెటి వేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. ఇలాంటి దుషపాలకులు నేడు అధికార దాహంతోసంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నాయీబ్రాహ్మణుల బానిసలుగా చూసిన టీడీపీ నేతల కుట్రలు భగ్నం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో నాయీబ్రాహ్మణులందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ మన సామాజిక వర్గాన్ని ఆదరించిన ముఖ్యమంత్రి జగన్ కు కృతజ్ఞతగా నిలిచి ఆయనను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకొని తద్వారా అభివద్ధి బాటలో పయనించాలని కోరారు. వచ్చే జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా నాయీబ్రాహ్మణ యాత్ర చేపట్టి టీటీడీ తప్పుడు ప్రచారాలను తిప్పికొడుతూ నాయీ బ్రాహ్మణులను చైతన్యవంతుల్ని చేయాలని తెలిపారు. ఇందుకు అందరూ సన్నిద్ధం కావాలని, సంక్షేమ సారథి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బరాయులు, ఆంధ్ర, ఉత్తరాంధ్ర అధ్యక్షులు కొల్లు కోటేశ్వరరావు, సూకరాజు, రాష్ట్ర కోశాధికారి ధనవిజయుడు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు విశ్వనాథ్, దేవాలయాల విభాగం జేఏసీ అధ్యక్షుడు రాందాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి శైలజ, జిల్లా కన్వీనర్ సి. సురేంద్ర, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యం, నగర అధ్యక్షుడు మహేష్, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## తుఫాను భాధిత చేనేతలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**



తిరుపతిజిల్లా,సత్యవేడునియోజకవర్గం,వరదయ్యపాలెం మండలం లోని కారిపాకం గ్రామంలో దేవాంగ, చేనేత నాయకులు పర్యటించి మీచౌంగ్ తుఫాన్ భాదిత చేనేతలను కలసి,వారి ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు.వ్యవసాయం తరువాత అతి పెద్ద కుటీర పరిశ్రమ ఐన చేనేత ఇప్పటికే అంపశయ్యపై ఉందని,గోరుచుట్టుపై రోకటి పోటులా ఇప్పుడు తుఫాన్ ప్రభావం చూపిందని అన్నారు.జిల్లా లోని వెంకటగిరి,శ్రీకాళహస్తి,సత్యవేడు,గూడూరు,చంద్రగిరి నియోజకవర్గాలతో పాటుగా పుత్తూరులోని చేనేత మగ్గాలపై ఉన్న నూలు,పట్టు,జరీ లాంటి ముడిసరకులు,తేమ చేత పాడయిపోయిందని,నాణ్యత కోల్పోయినదని వారు తెలిపారు.కొంత మేర ఉత్పత్తి చేసిన వస్త్రం కూడా డామేజ్ అయిందని గుంతల్లో నీరు చేరడంతో కొన్ని పని ముట్లు దెబ్బతిన్నదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సంబందిత అధికారులచే క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి,నష్ట పోయిన చేనేతలకు తగు నష్ట పరిహారం వెంటనే ఇప్పించి చేనేతలను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ దేవాంగ సాధికార సమితి కన్వీనర్ మరియు రాష్ట్ర దేవాంగ సంఘం కార్యవర్గ సభ్యులు శివశంకర నాప మునిరాజా,ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి,బుద్ధి విజయలక్ష్మి(సూళ్లూరుపేట),సంయుక్త కార్యదర్శి బండారు శారద,స్థానిక చేనేతలు సప్రం సుధాకర్, చలపతి, రఘునాథ్, హరికృష్ణ,బాలాజీ, పలువురు చేనేతలు, మహిళలు పాల్గొన్నారు.

## శుభమస్తు 4వ లక్కీడ్రా విజేత కుమారి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



తిరుపతి నగర పరిధిలోని ప్రముఖ షాపింగ్ మాల్ శుభమస్తు వారు నిర్వహిస్తున్న పెద్ద పండుగలు పెద్ద పెద్ద కార్లు రోజుకో స్కూటర్ స్కీం లో భాగంగా 4వ రోజు లక్కీ డ్రా విజేతగా రాజమహేంద్రవరం కు చెందిన కుమారి గెలుపొందారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన లక్కీ డ్రా ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిధి సాయి సుధా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి చేతుల మీదుగా కూపన్ తీయడం జరిగింది. షాపింగ్ మాల్ నిర్వాహకులు మాట్లాడుతూ డిసెంబర్ 8 నుండి జనవరి 14వ తేదీ వరకు 37 రోజులపాటు ప్రతిరోజు లక్కీ డ్రాలో శుభమస్తు ఖాతాదారులు బహుమతులు పొందే అవకాశం ఉందన్నారు. 37 ఎలక్ట్రిక్ స్కూటర్లు, రెండు కార్లను ఖాతాదారుల కోసం బహుమతుల రూపంలో అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బ్రాంచ్ మేనేజర్ మునిశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీని సందర్శించిన ప్రొఫెసర్ సూర్య ప్రకాశ రావు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**




శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని లా విభాగాన్ని దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ సూర్య ప్రకాష్ రావు మంగళవారం సందర్శించారు. రాజ్యాంగంలోని సహకార సమైక్య భావాలను ఎదుర్కొంటున్న కొత్త సవాలను గురించి విద్యార్థులకు ప్రత్యేక ఉపన్యాసాన్ని ఇచ్చారు. ప్రొఫెసర్ సూర్య ప్రకాశ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక సందర్భాలను జ్ఞాపకం చేశారు. చరిత్ర మొదలుఇప్పటి వరకు జరిగిన, జరుగుతున్న అనేక విషయాల గురించి విద్యార్థులకు విశదీకరించారు. ఈ ప్రత్యేక ఉపన్యాసంలో భాగంగా డాఎమాధురీ పరదేశి, హెడ్ ఆఫ్ లా డిపార్ట్మెంట్, ప్రొఫెసర్ సీతా కుమారి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాఎసునీతా కాణిపాకం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాఎఇందిరా ప్రియదర్శిని లా డిపార్ట్మెంట్ విద్యార్థినులు పాల్గొని అనేక విషయాల మీద చైతన్యం పొందారు. అనంతరం ప్రొఫెసర్ సూర్య ప్రకాశ రావు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులతి ప్రొఫెసర్ డి.భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజనీ లను కలిశారు.

## ఒప్పంద ఉద్యోగులకు జీతాలు ఇవ్వండి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగులు, పెన్షనర్లు తమతమ కుటుంబాలను పోషించుకోవడానికి ఉపయోగపడే తమ శ్రమ ఫలితమైన జీతాలను పెన్షన్ లను త్వరగా ఇప్పించు ముక్కంటీశా అని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వేడుకున్నారు.పొట్ట కూటి కోసం చాలీచాలని జీతాలకు పనిచేస్తున్న చిరుద్యోగులపై దయ చూపాల్సిన గురుతర బాధ్యత పెద్ద ఉద్యోగులపై ఉన్నదని పేర్కొన్నారు.ఎంతో పురాణ ప్రసిద్ధి చెందిన ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలొ వివిధ విభాగాలలో పనిచేస్తున్న సుమారు ఐదు వందల మంది ఒప్పంద ఉద్యోగులు మరియు సెక్యూరిటీ విధులు నిర్వహించే వారికి నెల గడచి పన్నెండు రోజులైనా, ఇప్పటి వరకు జీతం డబ్బులు అందించకపోవడం చాలా దారుణమని ఆరోపించారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వెంటనే స్పందించి ఎవరెవరికి ఇంకనూ వేతనాలు చెల్లించ లేదో వారందరికీ తక్షణమే చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది వేతన జీవులు జీతాలు సకాలంలో అందక తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు కామేష్ యాదవ్, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కమలమ్మకు శ్రద్ధాంజలి

### - బొల్లినేని జగన్నాథం నాయుడు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**



శ్రీకాళహస్తి మండలం తొండమనాడు పేట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఆయప్పగారి శివారెడ్డి మాతృమూర్తి కమలమ్మ ఆకస్మిక మృతికి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు ఫోటో రైట్ అప్ కమలమ్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న బొల్లినేని

ఫారం-6, 7, 8 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో

## క్షుణ్ణంగా పరిశీలించాలి

**- ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ -2024 కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 9వ తేదీ వరకు అందిన దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనను పక్కాగా, వేగంగా పూర్తి చేయాలని ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. మంగళవారం సాయంత్రం నగర పాలక కార్యాలయంలో బిఎల్వోలు, సూపర్వైజర్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ, ఏఈఆర్వోలు మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీ వరకు అందిన ఫారం-6, 7, 8 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రతి దరఖాస్తు, దరఖాస్తుతో పాటు జతచేసిన సర్టిఫికెట్లను పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్న వాటిని ఆమోదించి అప్లోడ్ చేయాలన్నారు. సూపర్వైజర్ అధికారులు వారి పరిధిలోని దరఖాస్తు పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేయాలన్నారు. బిఎల్వోలు, సూపర్వైజర్ అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా తప్పులు లేని తుది ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. జీరో డోర్ నెంబర్లు, డబుల్ ఎంట్రీలు తదితర దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పథకాలు.. రాష్ట్రానికి అభివృద్ధి బాటలు

**గంగవరం, మేజర్‌న్యూస్:**



రాష్ట్రంలో జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధికి బాటలు వేశాయని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లాద పేర్కొన్నారు. మండలంలోని మేలుమాయి పంచాయతీ సచివాలయం పరిధిలోవైసీపీ మండల యువత అధ్యక్షులు వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో "వై ఏపీ నీడ్స్ జగన్ అనే "కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మేలుమాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా డిబిటీ మరియు నాన్ డిబిటీ ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ నిధులను ప్రజలకు తెలియచేశాడు. గడచిన నాలుగున్నర సంవత్సరంలో జగనన్న ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి పేదవాడికి, ప్రతి గడపకి చేరిందన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల కన్వీనర్ ఆర్ మోహన్ రెడ్డి,జడ్పీటీసీ పార్వతిచంద్రప్ప, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎస్ గిరి రాజా రెడ్డి ,సీనియర్ నాయకులు శ్రీరాములు రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ ఎస్.వినోద్ కుమార్, మేలుమాయి పంచాయతి సర్పంచ్ చందన పవన్ కుమార్, ఎంపీటీసీ శ్రీధర్,రాఘవ రెడ్డి, బాబు రెడ్డి, బాలకృష్ణ హేమంత్ రెడ్డి, తిమ్మ రెడ్డి,శ్రీరాములు రామాంజులు, మరియు నితీష్, కిషోర్, సుబ్రమణ్యం,రవి, ప్రకాష్,తిప్పయ, అనిల్, పంచాయతీ నాయకులు, వార్డుమెంబర్లకు, కార్యకర్తలు, మహిళలకు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజలు పాల్గొన్నారు.

# కాణిపాకం గణనాధుని సేవలో ఏపి రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ జాయింట్ సెక్రటరీ

**ఐరాల, మేజర్ న్యూస్:**



కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జాయింట్ సెక్రటరీ జి.వి. సాయి ప్రసాద్ దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి,ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, అర్చకులు,వేదపండితులు, రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అశ్వరచన మండపంలో వారికి వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఎ ఈఓ విద్యాసాగర్ రెడ్డి,ఆలయ సూపర్ డెంట్ లు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేషవస్త్రాలు, అందనేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్,విగ్నేష్,ఐరాల రెవెన్యూశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటుగ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కరుణ కుమార్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**



విద్యార్థులు చదువుతో పాటుగా మానవ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ప్రిన్సిపల్ పి.జీవన్ జ్యోతి, జిల్లా బాల సంరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం,సి డి పి ఓ.నిర్మల,సి ఐ. బాలయ్య లతో కలసి పి వి కె యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ 1948.సంవత్సరం యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జ్ఞాపకార్థం డిసెంబర్ 10 న ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా మానవ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మనకు రాజ్యాంగం కల్పించిన హక్కుల అన్నియు మానవ అభివృద్ధికి ఉపయోగించుకోవలన్నారు.రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛ సమన్యాయం జీవించే హక్కులు కల్పించిందన్నారు. మన స్వేచ్ఛ కోసం ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హక్కులతో పాటుగా మన సంస్కృతి సంప్రదాయాలను కపడవలసి బాధ్యత మనందరి పై ఉందన్నారు.సమాజంలో అసమానంతలు తొలిగించాలని, స్త్రీలకు అనేకమైన సమస్యలు వుంటాయని భార్య - భర్త లకు సంబంధించి సమస్యలను జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు ఉన్న వన్ స్టాప్ సెంటర్స్ ద్వారా పరిస్కారించు కోవచ్చునని తెలిపారు.ప్రతి ఒక్కరు మన రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 19, 21, ను తప్పని సరిగా తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు.ర్యాగింగ్ వల్ల విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే వారుమవుతామని, మన స్వేచ్ఛ తో పాటుగా ఇతరులు కూడా స్వేచ్ఛగా జీవించేలా మన ప్రవర్తన ఉండాలన్నారు. అనంతరం బాలికల సంరక్షణ పై విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ మీరా సాహెబ్, ఎస్ ఐ. నాగ సౌజన్య ఏ ఎస్ ఐ. వల్లియమ్మ, కళాశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న

**- పన్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి**

**రేణిగుంట, మేజర్ న్యూస్:**



రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు పన్నీరుకాల్వ శ్రీధర్ నియమితులు అయినది విదితమే అందులో బాగంగా మంగళవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలసి నియామక పత్రం అందుకున్న పన్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి. ముందుగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పన్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పన్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా పార్టీ కోసం కష్టపడే వారికి ఎప్పుడు తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే మరోసారి నిరూపించారని అలాగే ఎమ్మెల్యే తన మీద నమ్మకంతో విమానాశ్రయం సలహా మండలి సభ్యులుగా నియమించారని ఆయన సూచనలతో విమానాశ్రయం అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేనీ భారీ మెజార్టీ గెలుపు కోసం పాటుపడుతున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, తూకివాకం ఎంపిటిసి ఆనందరావు, హేమభూషణ్ రెడ్డి, స్టార్ కృష్ణ, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జానపద విజ్ఞానమే మన దేశీయ సంస్కృతి

**ఆచార్య భక్తవత్సల రెడ్డి**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



జానపద విజ్ఞానం ద్వారానే మన సంస్కృతి పరిరక్షణ సాధ్యమవుతుందని హైదరాబాదు శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు నాగపట్ల భక్తవత్సల రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సారస్వత, సాంస్కృతిక సంఘం, మెట్రోపాలిటన్, న్యూయార్క్ ఏర్పాటు చేసిన ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం మంగళవారం సెనేట్ హాల్లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ.. మన ఆచారాలు, సాంప్రదాయాలు ఆహార అలవాట్లు, వేషధారణ, పండుగలు, ఇలా అనేక అంశాల్లో మన సంస్కృతి ప్రతిఫలిస్తుందని అన్నారు. వీటిని కాపాడుకోవడం ద్వారా మన సంస్కృతిని పరిరక్షించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హుస్సేన్ మాట్లాడుతూ.. తెలుగు విభాగం బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో విశేష కృషి చేస్తోందని అన్నారు. నిరంతరం సాహిత్య కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు పరిశోధకులకు అవసరమైన అవగాహనను పెంపొందిస్తున్నారని తెలిపారు.